ANDHRA JYOTI, Vijayawada. Regd No. H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 12/2/14

సంపుటి 9 : సంచిక 94 | విజయవాడ, అక్టోబరు 5, 1968 శనివారం | 6 పేజీలు : 12 పైసలు

File Copy
Dept. of Information and Publications
Telephone No. 4943 (O)

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు పై
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334 విజయవాడ-2



వర్ధమాన దేశాల మధ్య సహకారం, సమైక్యకృషి

విదేశాల ఒత్తిడిని ప్రతిఘటించడానికి అవసరమని ప్రధాని స్పష్టీకరణ

పెరూలో నూత్న సైనిక ప్రభుత్వం ఏర్పాటు

ప్రెసిడెంట్‌గా జాన్ వెలాస్కో అల్వరాడో

లిమా (పెరు), అక్టోబర్ 4—

ప్రెసిడెంట్ ఫెర్నాండో బెలాండీ ప్రభుత్వాన్ని కూలద్రోసిన తిరుగుబాటు వర్గంవారు పెరూ కొత్త అధ్యక్షుడుగా జనరల్ జాన్ వెలాస్కో అల్వరాడోను నియమించారు

విప్లవపార్టీ సైనిక మంత్రివర్గం ఏర్పాటుచేసినట్టు ఒక ప్రకటన ద్వారా తెలియజేసింది

సైనిక ప్రభుత్వంలో ప్రధాన మంత్రిగా జనరల్ ఎర్నెస్టో మాంటేగ్ కాంబేరో పోలీసు మంత్రిగా జనరల్ అర్మాండో అర్టోలా అకోర్ట్ విదేశమితులయారు ఆర్థిక మంత్రిగా రియర్ అడ్మిరల్ అల్ఫాన్సోనవరో రోమెరో, విదేశ వ్యవహారాల మంత్రిగా జనరల్ ఎడ్గార్డో మెర్కాడోజారిన్ వుంటారు.

సైనిక నాయకులు విడుదల చేసిన ఒక ప్రకటనలో పత్రికా స్వాతంత్ర్యానికి ఎట్టి భంగం కలుగదని ప్రకటించారు.

బెలాండి ప్రభుత్వం "అన్యాయంగా అణచివేసిన వ్యక్తిగత హక్కులను" పరిరక్షిస్తామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అమెరికాలోని పెరూలియన్ రాయబారి బెలాండీ బావమరది అయిన సెల్పోపాస్టర్ తన పదవికి రాజీనామా చేసినట్టు వాషింగ్టన్ వార్తలు తెలుపుతున్నవి.

తిరుగుబాటు వార్తలు అందడంతోనే బక్యరాజ్యసమితిలోని పెరూ ప్రధాన ప్రతినిధి డాక్టర్ అల్బర్టో రుబోవా పదవిని విసర్జించినట్టు తెలుస్తున్నది.

అమెరికన్ అధికార వర్గాల అసంతృప్తి

వాషింగ్టన్. అక్టోబరు 4— పెరూ

(మిగతా 4 వ పేజీలో)

దక్షిణ రైల్వే మైక్రోవేవ్ పథకం

సందిహిల్స్‌వద్ద నిర్మించిన స్టేషన్‌కు ప్రారంభోత్సవం

బెంగుళూరు, అక్టోబరు 4— ఇక్కడకు 85 మైళ్ళ దూరంలోని సందిహిల్స్‌పై స్థాపించిన మైక్రోవేవ్‌రిసీవర్ స్టేషన్‌ను గత బుధవారంనాడు లాంఛనప్రాయంగా ప్రారంభించడంతో దక్షిణ రైల్వే మైక్రోవేవ్ సమాచార సంబంధ వ్యవస్థలో మరొక లింక్ ఏర్పడింది.

ఈ మైక్రోవేవ్ స్టేషన్‌ను సింహళ ప్రభుత్వ రైల్వేల జనరల్ మేనేజర్ శ్రీ టి. రంపాలా లాంఛనప్రాయంగా ప్రారంభించారు.

15 కోట్ల ఖర్చుతో దక్షిణ రైల్వే నిర్వహిస్తున్న మైక్రోవేవ్ పథకంలో ఇది 16 వ స్టేషన్. పథకంలోని 26 స్టేషన్ల నిర్మాణం పూర్తి అయినపుడు దక్షిణ రైల్వేకి ఆసియాలో కెల్లా పెద్దదియిన రేడియో సమాచార వ్యవస్థ ఏర్పడగలదు దక్షిణ మధ్య రైల్వేలోని హుబ్లీ—విజయవాడ డివిజన్ కేంద్రాల మధ్య వేగంగాను, శక్తివంతంగాను సమాచార ప్రసారానికి దీనివల్ల వీలుకలుగుతుంది.

లోకంతీరు

"ఆఫీసుకేనా? అటుకాదు, ఇటు నాలుగురోజులు వరసగా సెలవులు రావడంతో దారి మరిచిపోయి నట్టున్నావు!"

శ్రీ ఎస్. వి. కృష్ణమూర్తిరావు మరణం

లోకసభ మాజీ డిప్యూటీ స్పీకర్

న్యూఢిల్లీ, అక్టోబరు 4— లోకసభ మాజీ డిప్యూటీ స్పీకర్ శ్రీ ఎస్. వి. కృష్ణమూర్తిరావు నేటి ఉదయం ఇక్కడ మరణించారు.

ఆయన వయస్సు 66 సంవత్సరాలు.

కొద్ది రోజుల క్రిందే ఆయనకు పెద్దపేగులో రక్తస్రావం ప్రారంభంకాగా, ఇక్కడ వెల్లింగ్టన్ నర్సింగ్ హోమ్‌లో చేరారు.

శ్రీ రావుకు నిన్నటినుంచి మూత్ర పిండాలలో దోషం ప్రారంభమైంది. అప్పటి నుంచి పరిస్థితి క్షీణించింది.

నేటి ఉదయం ఆరు గంటలకు మరణించారు.

ఆయనకు తల్లి, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు.

కుమారుడు నిన్నరాత్రి అమెరికానుంచి విమానంలో వచ్చారు.

శ్రీ రావు 1962 వరకు రాజ్యసభ ఉపాధ్యక్షులుగా ఎది సంవత్సరాలపాటు వున్నారు. లోకసభ ఎన్నికలలో గెలిచిన తరువాత మూడవ లోకసభకు డిప్యూటీ స్పీకర్ అయ్యారు.

గంభీరశాస్త్రి, సరళ వాక్చతురుడు ఆయన. పార్లమెంటరీ వ్యవహారాలలో విశారదుడు.

శ్రీ కృష్ణమూర్తిరావు 1902 నవంబరు 15న జన్మించారు. మైసూర్‌లోని నిమోగా లోను, తుమ్‌కూర్‌లోను విద్యాభ్యాసం చేశారు. బెంగుళూరు. పూనాలలో ఉన్నత విద్య అభ్యసించారు. అక్కడనుంచి ఆయన న్యాయశాస్త్రంలో పట్టా స్వీకరించారు.

శ్రీ రావు పట్టుదలగల కాంగ్రెసువాది. 1942 "క్విట్ ఇండియా" ఉద్యమంలో పాల్గొన్నందుకు 18 నెలలు జైలుశిక్ష అనుభవించారు.

1945 నుంచి 49 వరకు మైసూర్ రిప్రజంటేటివ్ అసెంబ్లీ సభ్యులుగా వున్నారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించిన కాన్‌స్టిట్యూయెంట్ అసెంబ్లీ సభ్యులు.

1952 లో రాజ్యసభ ఏర్పడినప్పుడు డిప్యూటీ చైర్మన్‌గా ఆయనను ఎన్నిక చేసుకోవాలను కున్నారు. ఆయన ఆ అధికారాన్ని ద్విగుణీకృతంగా నిర్వర్తించారు.

ఆయన కామన్‌వెల్త్ దేశాల పార్లమెంటరీ వ్యవహారాలసమావేశాలలో పాల్గొన్నారు. రష్యా చైనాలతో సహా భారత పార్లమెంటరీ ప్రతినిధి వర్గాలకు నాయకత్వం వహించారు.

శ్రీ కృష్ణమూర్తిరావు కన్నడంలోను, ఇంగ్లీషులోను పెక్కు పుస్తకాలు రచించారు. నెహ్రూ వ్రాసిన "డిస్కవరీ ఆఫ్ ఇండియా" గాంధీజీ వ్రాసిన "సత్యాగ్రహ ఇన్ సౌత్ ఆఫ్రికా"లను కూడా అనువదించారు.

అంత్యక్రియలు నేటి సాయంత్రం నిగమబోధి ఘాట్‌వద్ద జరుగుతాయి.

వండారా పార్క్‌లో శ్రీ కృష్ణమూర్తిరావు కుమార్తె నివాస గృహం నుంచి మధ్యాహ్నం రెండు గంటలకు ఊరేగింపు బయలుదేరుతుంది.

దక్షిణ అమెరికా, ఆసియా సమస్యలపై చిలీ విదేశాంగ మంత్రితో శ్రీమతి ఇందిరాగాంధి చర్చలు

శాంటియాగో, అక్టోబర్ 4—

దక్షిణ అమెరికా, ఆసియాలలోని సాధారణ రాజకీయ పరిస్థితిని గురించి వర్ధమాన దేశాల సమస్యలను గురించి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, చిలియన్ విదేశాంగ మంత్రి సెనార్ గాబ్రియల్ వాల్డేజ్‌లు నిన్న ఇక్కడ జరిపిన సమావేశంలో చర్చించినట్టు తెలుస్తున్నది

తొలి కార్యక్రమం ప్రకారం భారత-చిలీ ప్రతినిధి వర్గాలమధ్య అధికార స్థాయిలో మామూలే చర్చలు జరగవలసి ఉంది కాని పెరూలో సైనిక తిరుగుబాటు జరగడం మూలంగా శ్రీమతి గాంధి, చిలియన్ విదేశాంగ మంత్రి శ్రీ వాల్డేజ్‌లు చర్చలు జరిపారు

లాటిన్ అమెరికాలోని సాధారణ రాజకీయ పరిస్థితిని గురించి, పెరూలోని పరిణామాలను గురించి శ్రీ వాల్డేజ్ భారత ప్రధానికి వివరించినట్టు తెలుస్తున్నది. చిలీ ఆర్థిక, సాంఘిక విధానం గురించి కూడా ఆయన వివరించారు.

భారత ప్రధాని ప్రస్తుత భారత దేశంలోని పరిస్థితిని గురించి వివరించారు. విదేశీ సహాయం మూలంగా భారత దేశం వంటి వర్ధమాన దేశం ఏ విధంగా విదేశీ వత్తిళ్ళకు లొంగిపోయేది ఆమె వివరించినట్టు కూడా తెలుస్తున్నది. వర్ధమాన దేశాలు ఒకరి కొకరు సహాయం చేసుకొనడం ద్వారా కలిసి పనిచేసినప్పుడే అటువంటి వత్తిళ్ళను ఎదుర్కొనగలవని ఆమె నొక్కి చెప్పారు.

అలీన విధానం పాత్ర గురించి, అధికార కూటములకు స్వతంత్రంగా ప్రపంచ దేశాల తృతీయ కూటమి ఏర్పాటు అవసరం గురించి ఇరువురి మధ్య ప్రాథమికంగా ఏకాభిప్రాయం వున్నట్టు చర్చల సందర్భంలో వెల్లడైంది నూతన అలీన దేశాల మహాసభ ఏర్పాటుకు గల అవకాశాలు కూడా ఈ చర్చలలో వెల్లడైనాయి. ఇప్పటివరకు అలీన దేశాల సభ ఆఫ్రో - ఆసియన్ దేశాలకు మాత్రమే పరిమితమై ఉంది. ఇప్పుడు లాటిన్ అమెరికన్ దేశాలను కూడా ఆ సభలోకి తీసుకొచ్చే అవకాశం ఏర్పడింది. అటువంటి సభలో పాల్గొనాలనే కోర్కెను చిలీ వెలిబుచ్చినట్టు తెలుస్తున్నది.

ఎక్కువ గందరగోళం లేని మహాసభ ఉపయోగకరమని భారత దేశం భావిస్తున్నట్టు ప్రధాని వివరించారు. ఎక్కువ ఆశలు పెట్టుకొంటే మాత్రం అసలు మొత్తం ఉద్దేశమే దెబ్బతింటుందని. ఆమె చెప్పినట్టు తెలుస్తున్నది.

అధ్యక్షుని ప్రసంగం

స్వేచ్ఛ, శాంతి, ప్రజాస్వామ్యం వంటి అభిప్రాయాలను అమలు జరుపుతున్న గొప్పదేశం భారతదేశమని చిలీ అధ్యక్షుడు ఫ్రెయ్ నిన్న వర్ణించారు.

ప్రధాని మంత్రితో ప్రయాణిస్తున్న భారత ప్రాతినిధులతో మాటాడుతూ ఆయనపై వర్ణన చేశారు. ప్రపంచ సంస్థలలో భారతదేశ పాత్రను ఆయన కొనియాడారు. ప్రధాని చిలీ విదేశాంగ మంత్రితో జరిపిన చర్చలు ఎంతో ఉపయోగకరమైనవని, ఉభయ దేశాల మధ్య భవిష్యత్తులో ఎక్కువ సహకారం లభ్యమయ్యేవిధంగా ఆ సంభాషణలు ముగుస్తాయనే ఆశాభావం ఆయన వ్యక్తపరచారు.

అంతర్జాతీయ వాణిజ్యంలో మరింత న్యాయం పొందడానికి రెండు దేశాలు సమన్వయంగా కృషిచేయాలని ఆయన సూచించారు.

భారతదేశంతో వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలు అభివృద్ధి చేసుకోవలసిన అవసరం గురించి చిలియన్ ప్రెసిడెంట్ చెప్పారు. కాని, రాజకీయ సంబంధాలకు ఆయన ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు.

పెరూ సంఘటనలపై అధికారులతోను, సలహాదారులతోను జరుపుతున్న ఉన్నతాధికార స్థాయి చర్చలను మధ్యలో ఆపుజేసి ప్రెసిడెంట్ భారతీయ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, పెరూలో జరిగిన తిరుగుబాటును గురించి వ్యాఖ్యానించడానికి ఆయన విరాకరించారు.

కాని ఆ సైనిక తిరుగుబాటుపట్ల మంత్రులు ఆందోళనపడుతున్నట్టు కనపడుతున్నారు. చిలీదేశం చుట్టూవున్న దేశాలలో ప్రస్తుతం సైనిక ప్రభుత్వాలు ఉన్నాయి. అందువలన ప్రజాస్వామిక ప్రభుత్వం కొనసాగిందడం మరింత కష్టమౌతుంది.

మహాత్మా గాంధీ శత జయంతి ఉత్సవాలు తిలకించడానికి వచ్చే చిలియన్ కమిటీకి నాయకత్వం వహించడానికి అంగీకరించినట్టు ప్రెసిడెంటు వెల్లడి చేశారు,

భారతదేశంవల్ల, భారతదేశ చరిత్రవల్ల చిలీ ప్రజలలో గొప్ప అభిమానం వుందని అయన చెప్పారు. ఉభయ దేశాల మధ్య

(మిగతా 4 వ పేజీలో)

రాష్ట్రపతి హైదరాబాద్ ఆగమనం

హైదరాబాద్, అక్టోబర్ 4— రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ నేడిక్కడకు వచ్చినప్పుడు ఆయనకు బేగంపేట విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం చెప్పారు.

రేపటి నుంచి ప్రారంభం కానున్న ఉస్మానియా యూనివర్శిటీ స్వర్ణోత్సవాలకు ప్రారంభోత్సవం చేయడానికి ఆయన వచ్చారు.

డాక్టర్ జాకీర్ హుస్సేన్‌కు రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, మేయర్ శ్రీమతి కుముద్ నాయక్, సివిల్ సప్లయిస్ మంత్రి, ఉస్మానియా యూనివర్శిటీ స్వర్ణోత్సవాల ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ వి. బి. రాజు, వైస్-ఛాన్సలర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డి, ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ ప్రమోద్ కుమార్ రెడ్డి ప్రభృతులు రాష్ట్రపతికి విమానం దిగగానే పూలమాలలు వేశారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. జగన్మోహన్ రెడ్డి, న్యాయమూర్తులు, పోలీసు ఇన్‌స్పెక్టర్, జనరల్, ప్రత్యేక ఇన్‌స్పెక్టర్ జనరల్, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు కూడా రాష్ట్రపతికి విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

గవర్నర్‌తో కలసి రాష్ట్రపతి కారులో రాజభవన్ వెళ్ళారు.

చౌకడిపోలకు సహకార రైస్ మిల్లుల బియ్యం

నూటికి ఎనభైవంతులను ఫుడ్‌కార్పొరేషన్ ధరలకు విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాదు, అక్టోబర్ 4—

రాష్ట్రంలోని లాంధై మూడు సహకార బియ్యం మిల్లులు మరపట్టే బియ్యంలో 80 శాతాన్ని ఫుడ్ కార్పొరేషన్ నిర్ణయించిన కంట్రోలు ధరలకు చౌక డిపోలకు, వినియోగదారుల సహకార సంస్థలకు విక్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

జిల్లా, ప్రాథమిక సహకార మార్కెటింగ్ సంస్థల సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ విషయాన్ని తెలియజేశారు

రైస్ మిల్లులు నేరుగా బియ్యాన్ని కంట్రోలు ధరకు విక్రయించగలవని. కనెక్షన్లు కోటాలను నిర్ణయించగలరని ముఖ్యమంత్రి వివరించారు.

ఈ సమావేశంలో రెవిన్యూ మంత్రి శ్రీ వి.బి రాజు, సహకార మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి వున్నారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ రైస్ మిల్లులలో దేనిపట్ల పక్షపాతవైఖరిని చూపడం జరగదోదని హామీ ఇచ్చారు

ప్రస్తుతమున్న ఏర్పాటు ప్రకారం సహకార రైసు మిల్లులు మర ఆడించిన బియ్యంలో 80 వ తులు ఫుడ్‌కార్పొరేషన్ బియ్యం నాణ్యత ననుసరించి నిర్ణయించిన ధరలకు విక్రయించవలసివుందని ఈ లావాదేవీలలో సహకార రైస్ మిల్లులకు అయిదు లక్షల మేరకు నష్టం వాటిలినదని రాష్ట్ర సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ నరసారెడ్డి అన్నారు. రైతులనుంచి ధాన్యం సేకరణకు సహకార రైస్ మిల్లులను కొన్ని మండలాలను కేటాయించవలసిన అవశ్యకతను ముఖ్యమంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రయివేట్ రైస్ మిల్లులకు సమీపంలోని గ్రామాలు కేటాయించి వుండగా సహకార రైస్ మిల్లులను దూరంగావున్న గ్రామాలు కేటాయించడం జరిగిందని అన్నారు.

రైతుల నుంచి ధాన్య సేకరణకు అవసరమైన నిధులను సమకూర్చాలని లేదా ప్యాక్సులలో ఇతర ఆర్థిక సహాయ సంస్థల నుంచి నిధుల వాడకపు అవకాశం కల్పించాలని శ్రీ నరసారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మార్కెటింగ్ సంస్థలకు చెందిన సహకార మిల్లులకు కనీసం ఆరు నెలల చరకు అవసరమైన ధాన్యం సేకరణకు ధాన్య సేకరణ మండలాలను నిర్ణయించే ప్రాధాన్యం ఇవ్వాలని సమావేశం ప్రభుత్వానికి సూచించింది. ఈ విషయంలో ఫుడ్ కార్పొరేషన్ ప్రయివేట్, సహకార మిల్లుల మధ్య పక్షపాతం చూపుతున్నదని ఆయన ఆరోపించారు.

మంత్రి శ్రీ వి. బి. రాజు ప్రసంగిస్తూ, రాష్ట్రంలో సేకరించే బియ్యాన్ని ఆయా జిల్లాలలోనే వినియోగించడానికి అంగీకరించినట్టు తెలియజేశారు.

పరిశ్రమల అభివృద్ధికి రష్యా సహాయం

—ఇతోధికంగా లభించే సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 4—

ఎరువులు, పెట్రోలియం - రసాయన పదార్థాలు, అటవీఉత్పత్తులను అభివృద్ధి చేయడానికిగాను భారతదేశానికి రష్యా సహాయం చేయగలదని తెలుస్తున్నది.

ఇటీవల మాస్కోలో ప్రజాశాంతిసంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ గాడ్గిల్ పాల్గొన్న వహించినబృందానికి సోవియెట్ అధికారుల బృందానికిమధ్య జరిగిన చర్చలఅనంతరం ఆ పరిశ్రమల అభివృద్ధికి ఉభయదేశాల మధ్య సహకారం ఎక్కువగా వుండగలదని భావించబడుతున్నది.

ప్రజాశాంతిసంఘం సభ్యులు శ్రీ ఆర్. వెంకట్రామన్, డాక్టర్ గాడ్గిల్ కేంద్ర ఉన్నతోద్యోగులుగల ఆ బృందం మాస్కోనుంచి నేడే తిరిగి వచ్చింది.

సంయుక్తంగా పారిశ్రామికవిర్వహణలో పాటు వచ్చే అయిదేళ్ళలో ఉభయ దేశాల మధ్య వ్యాపారం పెరగగలదని ఊహించబడుతున్నది. ఇందుకోసం నిర్దిష్టమైన ప్రతిపాదనలకు సాంకేతికస్థాయిలో చర్చలు జరగవలసి వుంది.

రెండుదేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని దృఢతరం చేయడానికి చర్చలు జరపాలని భారత ప్రతినిధివర్గం, సోవియెట్ వర్గాలు అంగీకరించినట్టు తెలుస్తున్నది.

ఈసారి చర్చలు ఢిల్లీలో జరుగుతాయి.

ఇటీవలి కాలంలో పారిశ్రామిక యంత్రాలు ఇంజనీరింగ్ వస్తువుల ఉత్పత్తిలో ఇండియా సాధించిన అభివృద్ధి దృష్ట్యా ఉభయ దేశాలమధ్య పారిశ్రామిక సహకారం, వ్యాపారం కూడా మారాలని ఇంతవరకు జరిగిన చర్చల వలన అంగీకారం కుదిరింది.

ఇండియాలో సోవియెట్ సహాయంతో నడుస్తున్న సంస్థలకు చెందిన సమస్యలు కూడా మాస్కోలో భారత బృందం చర్చించింది.

ఉస్మానియా విశ్వవిద్యాలయం
స్వర్ణోత్సవాల సందర్భంలో
అక్టోబరు 9 వ తేదీ సాయంత్రం 3-6 గంటల మధ్య జరిగే
సుల్తాన్ బజార్, ఉమెన్స్ కాలేజీ
విద్యార్థినుల ఉత్సవానికి విరివిగా సహాయము చెయ్యండి.


మా తండ్రిగారు శ్రీ బొబ్బా రంగారావుగారు (జననము 1907) ది. 29-9-68 న స్వర్గస్థులైనారు. పెద్దకర్మ 8-10-68 మంగళవారం కవుతరంలో (కృష్ణాజిల్లా) మా స్వగృహమున జరుగును.
బొబ్బా వెంకటరావు,
బొబ్బా జనార్దనరావు.


మంచి పొగాకుతో మంచి సిగరెట్టు


పనామా
ఒక మంచి సిగరెట్టు
నిపుణులచే శ్రేష్ఠమైన మంచి సువాసనగల క్రొత్త వర్జినియా పొగాకులను ఏరి చేయబడినది. అది మీ పనామా. అనుభవించి ఇతరులకు ఇచ్చుటకూ తగినది.

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ
GT (P) 2 (2) Jay Greens' Advts.

1968 అక్టోబర్ 5 శనివారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ చతుర్దశి
చతుర్దశి సా॥ 4.35 పూర్వాభాద్ర: ఉ॥ 10.00
వర్జ్యం: రా॥ 8.04 నుంచి 9.45 వరకు

• • •

1968 అక్టోబర్ 6 ఆదివారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆశ్వయుజ పూర్ణిమ
పూర్ణిమ సా॥ 5.16 ఉత్తరాభాద్ర: ఉ॥ 11.10
వర్జ్యం: రా॥ 11.59 నుంచి 1.41 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

"ధర్మమూర్తి"

వ్యక్తి సంఘంకంటె భిన్నుడు కాడు సంఘం వ్యక్తికంటె భిన్నమైనది కాదు. వ్యక్తి జీవితం, సంఘ జీవితం పరస్పరాశ్రితాలు

వ్యక్తి తనకు తాను నీతితో, నియమంతో ధర్మబద్ధుడై వుంటే చాలదు సంఘం కూడా అట్టిదే కావాలి అప్పుడుగాని వ్యక్తిగత నీతి వర్తనకు పరిపూర్ణత లేదు

ఈ దృష్టితో జీవితంలో, ముఖ్యంగా జాతి జీవితంలో నీతికి,ధర్మానుష్ఠానానికి గాంధీజీ విశేష ప్రాధాన్యమిచ్చాడు సంఘ జీవితంలోని ప్రతి స్వల్పాంశానికి నైతిక సౌశీల్యమే ఆధారంకావాలని విశ్వసించాడు నీతికి ఇంతగా ప్రాధాన్యమిచ్చిన ప్రజానాయకుడు ప్రపంచ చరిత్రలోనే మరొకడు లేడేమో

సాధారణార్థంలో రాజకీయాలు, నీతి వర్తనం పరస్పర విరుద్ధాలు. నేతి బీరకాయలో ఎంత నేయి వుందో రాజనీతిలో అంతనీతి వుంటుంది. సాధారణంగా కౌటిల్యం లేనిదే రాజకీయాలే లేవు

రాజకీయాలలో సచ్ఛీలానికి, సన్మార్గానికి సత్సాధనాలకు ప్రాధాన్యమివ్వడానికి గాంధీజీ యత్నించాడు మనం సాధించగోరిన లక్ష్యం మంచిదైనంత మాత్రాన చాలదు దాన్ని సాధించడానికి మనం వినియోగించే సాధనాలు కూడా మంచివై వుండాలి రాజకీయ రంగంలో నైతిక సూత్రాల అవలంబనం కోసమే మథనపడిన రాజర్షులు-రోమన్ చక్రవర్తి మార్కస్ అరెలియస్‌వంటి వారు-కొందరు ప్రాచీనకాలంలో లేకపోలేదు కాని, వారికంటె మిన్నగా, విశిష్టంగా, నైతిక సూత్రాలకు విస్తృతార్థాన్ని ఇచ్చిన ఆధునిక మహాపురుషుడు గాంధీజీయే.

లక్ష్యం మంచిదైతే సాధనాలు ఎట్టివైనా పరవాలేదన్నవాదం ఒకటి ఎప్పుడూ వున్నది ఉదాహరణకు దేశ స్వాతంత్ర్యం మన లక్ష్యమైతే, దాన్ని సాధించడానికి హింసా మార్గాన్ని అనుసరించినా, లేదా ఎట్టి మాయోపాయాలను, కుతంత్రాలను అవలంబించినా తప్పులేదని ఈ వాదాన్ని విశ్వసించేవారు భావిస్తారు దీన్ని గాంధీజీ పూర్తిగా వ్యతిరేకించాడు లక్ష్యంతో పాటు సాధనంకూడా పవిత్రమైనది, ధర్మబద్ధమైనది కావాలని ఆయన విశ్వాసం కనుకనే ఆయన భారత స్వాతంత్ర్య సాధనకు హింస కాక, అహింసామార్గమే అవలంబనీయమని భావించి, తాను నడిపిన ప్రతి ఉద్యమాన్ని అహింసావలంబకంగా చేశాడు సాధనం అపవిత్రమైనదైతే లక్ష్యంకూడా అపవిత్రంగా మారిపోతుందని ఆయన విశ్వాసం.

గాంధీజీ లండన్‌లో న్యాయవాద విద్యను అభ్యసించే కాలంలో బ్రిటిష్ రాజకీయాలలో గ్లాడ్‌స్టన్ ప్రముఖ వ్యక్తి అతడు రాజకీయాలలో సచ్ఛీలానికి అత్యంత ప్రాధాన్యమిచ్చిన వాడు తన ఆత్మకథలో గాంధీజీ పేర్కొనలేదుగాని, గ్లాడ్‌స్టన్ రాజకీయ, వ్యక్తిగత సచ్ఛీల ప్రభావం ఆయనపై అజ్ఞాతంగా వుండే వుండాలి ఆ తర్వాత ఆయన రస్కిన్, టాల్‌స్టాయ్‌ల నైతిక సిద్ధాంతాల ప్రభావానికి కూడా లోనయ్యాడు క్రైస్తవ నీతి సూత్రాలను దైనందిన వ్యక్తిగత జీవితానికే కాక, ఆర్థిక, రాజకీయరంగాలకు కూడా అన్వయించాలని వారి సిద్ధాంతం, తనకు రాజకీయ గురువని గాంధీజీ పేర్కొన్న గోఖలే నైతిక విశ్వాసాల ప్రభావం కూడా ఆయనపై విశేషంగా వున్నది

యౌవనకాలంలో ఇన్ని సత్ప్రభావాలకు లోనై తన జీవితాన్ని తదనుగుణంగా మలచుకున్న గాంధీజీ తుదివరకు ఈ నైతిక సూత్రాలను అసిధారావ్రతంగా ఆచరించి చూపాడు తన అనుయాయులచే అనుసరింపజేశాడు ఈ కారణంగా ఆయన నిర్వహించిన భారత స్వాతంత్ర్యోద్యమం ప్రపంచ చరిత్రలో అట్టి ఇతర ఉద్యమాలకెల్లా ఒకవిశిష్టతను పొందింది.

ఒక అర్ధశతాబ్దిగా గాంధీజీ మనకు నూరిపోసిన నైతికసూత్రాలు ఆయన నిష్క్రమించిన ఇంత స్వల్పకాలంలోనే ఏమైపోయినవో మనకు తెలిసినదే గాంధీ జయంతినాడు తప్పితే వాటిని జ్ఞాపకమైనా చేసుకునే రాజకీయవేత్తలు నేడు ఒకరిద్దరైనా కనబడతారో లేదో. గాంధీ శతజయంత్యుత్సవాల నిర్వహణకిస్తున్న ప్రాధాన్యంలో ఒక శతాంశమైనా ఆయన సిద్ధాంతానుష్ఠానానికిస్తే మనదేశం, మన ప్రజాజీవితం ఈ నాటి శోచనీయస్థితిలో ఒక్క క్షణమైనా మిగిలేదా ?

ఉస్మానియా అర్ధశతాబ్ది

ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలన్నిటిలోకి ప్రాచీనమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం నేడు స్వర్ణోత్సవం జరుపుకుంటున్నది విద్యారంగంలో విశేష కృషిచేసిన రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఈ ఉత్సవాలను ప్రారంభించడం ఎంతైనా సముచితంగా వున్నది

ఉస్మానియా విశ్వవిద్యాలయానికి నేటితో అర్ధశతాబ్ది వయస్సు వచ్చింది 1918లో అది ఏడవ నిజాం నవాబ్ మీర్ ఉస్మాన్ అలీఖాన్ పేరిట హైదరాబాదులో ప్రారంభమైంది. అయితే, దాని అసలు స్థాపకుడు దాని స్థాపనకు ప్రోద్బలమిచ్చిన సర్ అక్బర్ హైదరీ అని చెప్పాలి ప్రతిభాశాలి అయిన ఆ పరిపాలనాదక్షుని ఈ స్వర్ణోత్సవాల సందర్భంలో సంస్మరించక తప్పదు

ప్రారంభమైన సుమారు ఇరవై ఏళ్ళవరకు ఉస్మానియా యూనివర్సిటీకి సరియైన భవన సౌకర్యాలు లేవు 1939లో ఆర్ట్స్, కామర్స్ కాలేజీ భవనం ఏర్పడడంతో యూనివర్సిటీకి స్థిరమైన, సొంత భవనాలు లభించాయి.

నాటి నుంచి యూనివర్సిటీ పురోగమనం శీఘ్రగతిని సాగింది ఈ నాడు దానికి సుమారు 1600 ఎకరాల సొంత స్థలం వున్నది. అనేకమైన సొంత భవనాలున్నాయి ఈ భవనాల సంఖ్య కూడా క్రమంగా హెచ్చుతున్నది.

ఉస్మానియా మొదటి నుంచి బోధనా భాషగా ఉర్దూనే అవలంబించింది 1948లో హైదరాబాదు సంస్థానం ఇండియన్ యూనియన్‌లో విలీనమైన తర్వాత బోధనా భాష ఇంగ్లీషుకు మారింది అయినా, ఇప్పటికీ ఒక హిందీ కాలేజీ, ఒక ఉర్దూ కాలేజి దానికి అనుబంధమై వున్నాయి

హైదరాబాదు సంస్థానం మూడు భాగాలుగా విడిపోయి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత యూనివర్సిటీ క్రిందికి తొమ్మిది తెలంగాణా జిల్లాలలోని కాలేజీలు వచ్చాయి ఇప్పుడు మొత్తం దానిక్రింద వున్న కళాశాలలు 74 వరకు వున్నాయి ఈ ఏడాదిలో దాని విద్యార్థుల సంఖ్య 43, 245

వైస్ ఛాన్సలర్‌గా 1957 నుంచి వ్యవహరిస్తున్న డాక్టర్ డి ఎస్ రెడ్డి ఆధ్వర్యంలో యూనివర్సిటీ బహుముఖాలుగా విస్తరిస్తున్నది విద్యారంగంలో ఆయన సముపార్జించిన అపారానుభవమంతటిని యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించారు అనేకమైన క్రొత్త బోధనా విభాగాలు యూనివర్సిటీలో ఏర్పడ్డాయి అణుశక్తి సంఘం ప్రోత్సాహంతో రేడియేషన్ జెనిటిక్స్ పరిశోధన, గ్రాంట్స్ కమిషన్ సహాయంతో ఖగోళ పరిశోధన మొదలైన పెక్కు విభాగాలు ఏర్పడి వైజ్ఞానిక పరిశోధనా రంగంలో ఉస్మానియాకు సాటి విశ్వవిద్యాలయాలలో ప్రముఖస్థానాన్ని సంపాదించి పెట్టాయి ఫ్రెంచి, జర్మన్, రష్యన్ భాషా బోధనకు ప్రత్యేక సౌకర్యాలుండడం, ఆయా పాశ్చాత్య దేశాల యూనివర్సిటీలతో సన్నిహిత సంబంధాలను పెంచుకొనడమే కాక, అనేక విదేశాల నుంచి విద్యార్థులు వచ్చి విద్యాభ్యాసం చేయడానికి సౌకర్యాలను కల్పించిన ఘనతను కూడా ఉస్మానియా సంపాదించుకున్నది,

కడచిన పదేళ్ళలో విద్యార్థుల సంఖ్య రెట్టింపు కావడం, కొత్త విభాగాలనేకం ప్రారంభమై యూనివర్సిటీ విస్తరించడం హర్షించవలసిన విషయాలైనా, దానికి ఇంతవరకు ఆర్థిక సౌష్ఠవం చేకూరకపోవడం దురదృష్టం ఎప్పటికప్పుడు అది ధనాభావాన్ని ఎదుర్కొంటున్నది, దైనందిన నిర్వహణకు కావలసిన నిధులుకూడా లభ్యంకాక యూనివర్సిటీ పెక్కు ఇబ్బందులకు లోనౌతున్నది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాని పట్ల పూర్తి శ్రద్ధను వహించడం లేదనే వాదు కూడా వున్నది ఈ కారణంగా యూనివర్సిటీ విస్తరించవలసినంతగా విస్తరించకపోవడం కూడా జరుగుతున్నది అర్ధశతాబ్ది చరిత్రగల ఈ ఉత్తమ విద్యాసంస్థ సగర్వంగా స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న ఈ సమయంలోనైనా దాని శ్రేయస్సు పట్ల, పురోగతి పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇతోధిక శ్రద్ధాసక్తులు వహించడం, దాని సుస్థిరతకు, విస్తరణ పథకాలకు తోడ్పడడం కనీసపు కర్తవ్యం.

టాల్‌స్టాయ్ దృష్టిలో గాంధీజీ

రష్యన్ మహా రచయిత లియో టాల్‌స్టాయ్‌కి భారత ప్రజలంటే ఎంతో ఇష్టం. 1857-59 తిరుగుబాటు నాటికి ఆయన చిన్నవాడే. అయినా, ఆ పుటనాక్రమాన్ని తెలుసుకొంటూ భారత ప్రజల పట్ల పూర్తి సానుభూతితో వుండేవాడు. ఢిల్లీపడిపోయిన వార్త, అక్కడ బ్రిటిష్‌వారు చేసిన హోరాలు 1858 మార్చిలో తెలిసినప్పుడు ఆయన ఎంతో కోపం, అసహ్యంతో "బ్రిటన్ అమానుషచర్య" గురించి వ్రాశాడు. భారత సంస్కృతి గురించి ఆయన వివరంగా తెలుసుకొన్నాడు. దాని లోని ఉత్తమ గ్రంథాలను రష్యాలో ప్రచారంలో పెట్టాడు. టాల్‌స్టాయ్ తన దేశంలో భారతీయ సంస్కృతిని గురించి ప్రాచుర్యం కలిగించినంతగా ప్రపంచంలో మరే రచయితా తన దేశంలో చేసి వుండలేదు.

భారత జాతీయవిముక్తి ఉద్యమ నాయకులు చాలమంది తరచుగా రష్యాకెళ్ళి ఆ దేశంలోని అభ్యుదయ కాముకుల ప్రతినిధులవైపు చూడడంలో ఆశ్చర్యంలేదు. గాంధీ కూడా తాను దక్షిణాఫ్రికాలో సాంఘిక, రాజకీయ కార్యక్రమాలు ప్రారంభిస్తున్న ప్రథమ దినాలలో సలహా, సహాయాలకై రష్యన్ రచయిత లియో టాల్‌స్టాయ్ కేసి తిరిగాడు.

ఈ రెండు దేశాల మహద్వ్యక్తులు నెరపుకొన్న పరస్పర సహాయాన్ని గాంధీ, టాల్‌స్టాయ్‌ల మధ్య నడచిన ఉత్తరప్రత్యుత్తరాల నుంచి స్పష్టంగా తెలుసుకోవచ్చు.

టాల్‌స్టాయ్‌తో తమ ఉత్తర ప్రత్యుత్తరాలు ఏవిధంగా ప్రారంభమయ్యాయో గాంధీ తమ "దక్షిణాఫ్రికా సత్యాగ్రహం "ఆత్మకథ"లో వివరించారు ఉత్తర ఎత్యుత్తరాలు ప్రారంభం కావడానికి చాల ఏళ్ళముందే టాల్‌స్టాయ్ రచనలు చదివామని, భారతదేశంపట్ల ఆయన అభిప్రాయం తమకు తెలుసునని, ఆ జాబులు వ్రాసేనాటికే టాల్‌సాయ్ భావాలు చాలా తాము స్వీకరించామని గాంధీ వ్రాశారు. "నవజీవనం" "మన లోపలి దేవుని రాజ్యం" వంటి పుస్తకాలు తమకు బాగా నచ్చాయన్నారు. సమగ్రమైన నీతి నియమాలు, సత్యాపరాయణత దృష్ట్యా చూస్తే వీటిలో కన్న మిగతా రచనలలో అస్పష్టత కనిపిస్తుంది టాల్‌స్టాయ్ "ఒక హైందవుని లేఖ"—అంటూ వ్రాశారు. దానిలో వలస విధానాన్ని చాలా ఆవేశంతో ఖండించారు. భారతీయ సంస్కృతిపట్ల గౌరవం కనబరిచారు. అవే అతి ముఖ్యమూ, భవిష్యత్పూరకమూ అయిన ఆ ఉత్తర ప్రత్యుత్తరాల ప్రారంభానికి ప్రోత్సాహకం.

గాంధీ వ్రాసిన మొదటి జాబు 1909 అక్టోబర్ నెలలో లండన్ నుంచి యాస్నయా పోల్యానాకు పంపబడింది. దక్షిణాఫ్రికాలో మానవ హక్కులకై భారతీయులు సాగిస్తున్న పోరాటాన్ని బలపరచవలసిందిగా దానిలో కోరారు. అక్కడొక్క చోటనేగాక ప్రపంచంలో ఎక్కడెక్కడవున్న వలస పీడనకు, జాతి వివక్షకు వ్యతిరేకంగా, స్వాతంత్ర్య పరిరక్షణకై గొంతు విప్పమని టాల్‌స్టాయ్‌కి. ఆయన ద్వారా ప్రపంచంలోని అభ్యుదయ కాముకులందరకు గాంధీ దానిలో విజ్ఞప్తి చేశారు దానికి సమాధానంగా టాల్‌స్టాయ్ వ్రాసిన జాబులో దక్షిణాఫ్రికాలో భారతీయుల పోరాటం, పీడిత ప్రజలు ఆ దేశలో పడి వుండడానికి సమ్మతించడం లేదని నిరూపిస్తుందన్నారు. వారిలో జాతీయ ఆత్మ, చైతన్యమూ, స్వాతంత్ర్యకాంక్ష వేగంగా పెరుగుతున్నాయనడానికది నిదర్శనం అన్నారు.

1909 నవంబర్‌లో గాంధీ రెండవ ఉత్తరం వ్రాశారు, బ్రిటిష్ అధికారుల నుంచి న్యాయం పొందేందుకు ఆయన చేసిన ప్రయత్నాలు అప్పటికి విఫలం అయాయి. ఈ రెండవ ఉత్తరంలో సామ్రాజ్యవాద వ్యతిరేక లక్షణం బాగా విశదంగా గోచరిస్తుంది.

ఉత్తర ప్రత్యుత్తరాల క్రమంలో ఈ తాత్వికుడిద్దరు తమ మత, నైతిక సిద్ధాంతానుసారం అసహకార ప్రతిఘటన ఎద్దతులకే కట్టుబడి వుండాలని ధృవపరచారు.

"అహింస", "అసహకారం" అనే భావాలను వలన అధిపతులకు లొంగిపోవడంగా గాంధీ, టాల్‌సాయ్ విద్దరుకూడా వ్యాఖ్యానించి వుండలేదు. ఒక హైందవునికి లేఖ'లోను, గాంధీకి వ్రాసినమిగతా వుత్తరాలలోనుకూడా సామ్రాజ్య వాదులను గట్టిగా ప్రతిఘటించమని, వారి శాసనాలు పాటించవద్దని, వలస సైన్యాలలో చేరవద్దని, బ్రిటిష్ పరిపాలనతో సహకరించవలదని, అధికారులకు లొంగివుండవద్దని, పన్నులు చెల్లించవద్దని టాల్‌స్టాయ్ భారత ప్రజలకు చెప్పారు. సామ్రాజ్యవాదులను తరిమి వేయగలది ప్రజానీకం మాత్రమేనని గాంధీ గ్రహించాడు.



న్యూఢిల్లీలో 1946 లో వైస్రాయి భవనం నుంచి వెలుపలికి వస్తూ లార్డ్ పెథిక్‌లారెన్సుతో ముచ్చటిస్తున్న గాంధీజీ

అందుచేత సాధారణ ప్రజలలో విస్తృత తరగతులవారి పత్రాలను కోరాడు. 1909లో దక్షిణాఫ్రికాలో భారతీయుల పోరాటానికి నాయకత్వం వహించినప్పుడు, 1920 వ దశాబ్దంలో భారత దేశంలో జాతీయ విముక్తి పుష్కమానికి నాయకత్వం వహించినప్పుడు కూడా అదే జరిగింది. క్రియాశీలములయిన ఆయన విజ్ఞప్తులు భారతీయులలో స్వశక్తి మీద విశ్వాసం కలిగించాయి. 400 మిలియన్ల మంది మనుష్యులలో సామ్రాజ్యవాదాన్ని సామూహికంగా ప్రతిఘటించాలనే భావాన్ని కలిగించాయి. స్వేచ్ఛా సాధనకై నిర్విరామకమైన పోరాటానికి ప్రజలను ఉత్తేజితులను చేశాయి

1917 అక్టోబర్‌లో జరిగిన సోషలిస్టు మహావిప్లవం ఫలితంగా రష్యాలో వచ్చిన మహాతర పరిణామాల అర్థాన్ని ఆయన దురదృష్టవశాత్తు వెంటనే గ్రహించలేదు కాని, విరసకుల ప్రజాతంత్రాన్ని కూలద్రోయడంలో రష్యన్ కార్మికవర్గ స్వీకరించిన ఉత్తమాశయాలను. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయములను అభినందించాడు. కార్మిక - కర్షకుల తమ ప్రయోజనాలకోసం అక్టోబరి విప్లవం జరిపారని, దానితో సాధారణ కార్మికవర్గ తమ దేశానికి అధినాధులు, దాని భవిష్యత్తుకు నిర్మాతలు అయ్యారని ఆయన తెలుసుకొన్నాడు. అందుచేతనే. రష్యా విప్లవంలో పీడకవర్గాలమీద హింసాచర్యలు తప్ప కనేనివయాన్ని గాంధీ ఒప్పుకోకపోయినా "శ్రామిక వర్గం కోసం రష్యనులు మహాత్కార్యాలు చేశారు" అన్నాడు.

గాంధీ వలన దోపిడీకి జాతీయ పీడనకు వ్యతిరేకంగా ఎంతో విశ్వాసంతో, బహు ఎట్టదలతో పోరాడారు, అందుచేతనే వలస, సామ్రాజ్య బానిసత్వంనుంచి బయట పడేందుకు విజయమైన మార్గాన్ని పీడిత ప్రజలకు కనబరుస్తున్న దీపికను ఆయన రష్యాలో చూడగలిగారు.

సోవియెట్ రష్యా నాయకుడు వ్లాడిమిర్ లెనిన్ ఎడ్ల గాంధీకి ఎంతో సద్భావమూ, గౌరవమూ వున్నాయి. లెనిన్‌ను గొప్ప తత్వవేత్తగా, ప్రజలను నిర్మాణ పరచడంలో అసమాన్య ప్రజ్ఞాధారిగా, శ్రామిక ప్రజల ఉపద్రవ పోరాటాలను సమర్థవంతమైన నాయకుడుగా గాంధీ భావించారు. ఆయన లెనిన్ రచనలు కొన్నింటిని చదివారు.

సోవియట్ రష్యాలో జరుగుతున్న పరిణామాలను గాంధీ చాలా జాగ్రత్తగా తెలుసుకుంటూ వుండేవాడు. 1927 నవంబరులో అక్టోబరు విప్లవం దశమ వార్షికోత్సవానికి లెనిన్‌గ్రాడ్‌కెళ్ళి తిరిగి వచ్చాక జవహర్‌లాల్ నెహ్రూ సోవియట్‌లో తాము చూసినదంతా గాంధీకి చెప్పారు. జవహర్‌లాల్ వ్రాసిన "సోవియెట్ రష్యా"ను గాంధీ శ్రద్ధగా చదివారు. ఈ పుస్తకం భారతదేశంలో 1928 లో ప్రచురింపబడింది. అక్టోబరు విప్లవం గురించి, అది తెచ్చిన సాంఘిక, ఆర్థిక పరిణామాలను గురించి వివరాన్ని, విప్లవకారంగా దానిలో చెప్పడానికి నెహ్రూ పూనుకున్నారు.

రవీంద్రనాథ టాగోర్ వ్రాసిన "మస్తిష్కం నుంచి లేఖలు" అనే ప్రసిద్ధ గ్రంథంతో కూడా గాంధీకి బాగా పరిచయం వుంది. టాగోర్‌లాగనే ఆయన కూడా విద్యారంగంలోను, సాంస్కృతికాభివృద్ధిలోనూ సోవియెట్ పొందిన విజయాలను మెచ్చుకొన్నాడు భారత దేశంలో వున్న ఆ మాదిరి సమస్యలను పరిష్కరించే అవకాశం దృష్ట్యానే సోవియెట్ రష్యాలో వచ్చిన మార్పుల విషయమై గాంధీజీ శ్రద్ధచూపారు.

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఫాసిస్టు జర్మనీ, సైనికవాది జపాన్ దురాక్రమణను గాంధీ తీవ్రంగా ఖండించారు 1942లో సోవియెట్ ప్రజలు పోలు మూకలదాడిని తిప్పికొట్టడంలో రక్తం చారికించినప్పుడు ఆయన సోవియెట్ ప్రజల న్యాయ ఆశయం పట్ల పూర్తి సానుభూతి కనబరచారు. సుప్రసిద్ధమైన 'క్విట్ ఇండియా"(ఆగస్టు 1942) తీర్మానంలో, గాంధీ ప్రోత్సాహంతో భారత కాంగ్రెసు కార్యవర్గం తమస్వాతంత్ర్యాన్ని కాపాడుకొనేందుకు ఎంతో వీరత్వం కనబరుస్తున్న సోవియెట్ ప్రజలను చాలా అభినందించింది

సోవియెట్ యూనియన్‌లో గాంధీ పేరు చాలా ప్రఖ్యాతి పొందింది శ్రామికవర్గ మహాకవియైన మాక్సిం గోర్కీ సోవియెట్ యూనియన్‌లో గాంధీజీ దేశభక్తియుత కార్యకలాపాలకు విశేష ప్రాచుర్యం కలిగించారు. 1940వ దశాబ్దలో భారత జాతీయ విముక్తి పుష్కమం గాంధీజీ అఖండ నాయకత్వాన నాగుచున్నప్పుడు ఆయనను గురించి సోవియెట్ ప్రజలు తెలుసుకోవడం అవసరమని గోర్కీ తలచాడు. 1928 ప్రారంభంలో గాంధీని గురించి సంగ్రహంగా వ్రాయవలసిందని ఆయన రొమాలోలాను కోరాడు. వార్తా పత్రికలలో వచ్చే అంశాల వరకే మాకు గాంధీ గురించి తెలుసు ఆయన దృక్పథాలను గురించి బాగా తెలిసినవారి నుంచి రష్యన్ ప్రజలు తెలుసుకోవాలనుకుంటే" రొమాలోలా త్వరితంగా గోర్కీ కోరికను మన్నించాడు. 1928లోనే ఆయన గాంధీని గురించి వ్రాసిన వ్యాసం గోర్కీ సంపాదకత్వాన వెలువడుచున్న "వెనెదా" పత్రికలోను, మాస్కో పత్రిక 'క్రాస్నాయా నవ్" లోను వెలువడింది. 1924 లో లెనిన్‌గ్రాడ్‌లో రొమాలోలా వ్రాసిన "మహాత్మా గాంధీ" ప్రచురింపబడింది.

20 వ దశాబ్ది చివరకాలం, 30 వ దశాబ్ది రొమాలా గాంధీ,గాంధీజీల గురించి సోవియెట్ పత్రికలు వ్రాసిన అనేక వ్యాసాలు వెలువడ్డాయి భారత జాతీయ విముక్తి ఉద్యమ పరిణామాలు ఆయన నిర్వహించిన అసమాన పాత్రను వివరిస్తూ, అవి సోవియెట్ ప్రజలలో భారత దేశాన్ని గురించి విశేష పరిజ్ఞానం కలగడానికి తోడ్పడ్డాయి.

భారతదేశం స్వాతంత్ర్యాన్ని గడించడం, మన రెండు దేశాల మధ్య మైత్రీ సంబంధాలు, సహకారం ఏర్పడడంలో గాంధీ, ఆయన సిద్ధాంతాలు నిర్వహించిన చారిత్రక పాత్రను గురించి సోవియెట్ పత్రికలు సమగ్రంగా తెలుసుకునేందుకు అవకాశాలు ఏర్పడ్డాయి. గడిచిన కొద్ది సంవత్సరాలలో సోవియెట్ యూనియన్‌లో అనేక పుస్తకాలు ప్రచురింపబడ్డాయి. భారత జాతీయ విముక్తి ఉద్యమంలో గాంధీ పాత్రను గురించి వాటిలో విస్తృతమైన వివేచన జరపబడింది 1959లో ఆయన 90వ జన్మదినం సందర్భంగా గాంధీ "ఆత్మకథ" కొత్తప్రచురణ తీసుకురాబడింది.

గాంధీజీ శత జన్మదినోత్సవాలు పరవడానికి సోవియెట్ ప్రజలు విశేష ప్రయత్నాలు చేస్తున్నారు గాంధీ ఆత్మకథ' నూతన ప్రచురణ, "గాంధీ అభిప్రాయాలు" పేరున సోవియెట్ పత్రికలు వివిధ తత్వజ్ఞానియాలజీ ఇన్‌స్టిట్యూట్‌లో స్టాలిన్ పుస్తకాలు ఇ కొనుగోలు,ఎలిట్ సీలు వ్రాసిన ఒక మోనోగ్రాఫ్ ప్రచురింపబడుతున్నది సోవియట్ వార్తా పత్రికలకూ, రేడియో కోసము ఆయన జీవితమూ, కార్యక్రమాలు గురించి సమాచారం తయారు చేయబడింది పోస్టలు స్టాంపు ప్రకటించబడుతుంది ఆయన జీవిత విశేషాలతో ప్రదర్శనలు ఏర్పాటు చేయబడుతున్నాయి. అంతేకాదు ఆసియా ప్రజల ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తల గోష్ఠి ఏర్పాటు చేస్తూంది. దానిలో గాంధీజీ గురించి,ఆయన పోరాటాల గురించి శాస్త్రజ్ఞులు వ్యాసాలు చదువుతారు.

శతవార్షికోత్సవ కార్యక్రమాల నిర్వహణకై సోవియెట్ ఫెడరేషన్ కరస్పాండింగ్ సభ్యులు, ఆసియా ప్రజల ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరు అయిన వి. గవ్రూసోవ్ అధ్యక్షతన ఒక ప్రత్యేక కమిటీ నియమించబడింది ఆ ఇన్‌స్టిట్యూట్‌లో భారత విభాగం అధ్యక్షుడు ప్రొఫెసర్ వి. బలబుషేవిచ్ ఆ కమిటీకి ఉపాధ్యక్షులు.

సత్యాహింసలలో మహాత్ముడు జరిపిన ప్రయోగాలు

(1-10-68 సంచిక తరువాయి)

గాంధీజీ ప్రబోధించిన సత్యంలోని క్రియాశీల శక్తికో తత్వశాస్త్ర మూలమే మారిపోతున్నది.

సత్యాన్ని ఆచరించడానికి వ్యక్తికి తాను స్వతంత్రుడన్న భావం కలగాలి. ఒక పని చేయడమనేది వ్యక్తి స్వేచ్ఛాతత్వానికి చిహ్నం కాబట్టి వ్యక్తి స్వేచ్ఛాపూర్వకమైన సంకల్పంపైనే గాంధేయ విధానం ఆధారపడుతున్నది కాని ఏ రకమైన పూర్వనిర్ణీత వాదంపైన అది ఆధారపడదు లేదు.

అయితే. గాంధీ ఏదో మానవాతీత శక్తి వున్నదని దాని చేతిలోనే తాను నడుస్తున్నానని చెప్పేవారనుకోండి. కాని, అది సంప్రదాయ సిద్ధమైనది అటు తరువాత ఆయన మత కలహాలను ఎదుర్కొనవలసి వచ్చినప్పుడు సంప్రదాయ సిద్ధమైన మతాన్ని ఆవలపెట్టాడు. అంతేకాక,ఆయన మానవులలోని స్వేచ్ఛా సంకల్పాన్ని ప్రోత్సహించాడు. అతనిలోని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాడు. "నాలో నాకు విశ్వాసం కలదు. కనుక నేను అణచవానికి వీలులేని ఆశావాదిని. అయితే, ఇది అహంకారంగా కనిపించడం లేదా? కాని, అత్యంత వినమ్రుడనై నేను ఈ మాట అంటున్నాను. నానుంచి ఎంతో ఆశిస్తున్నాను కాబట్టే. నేను ఆశావాది'నని ఒకసారి గాంధీజీ అన్నాడు.

మానవునిస్వేచ్ఛలో విశ్వాసం అతనిలోని మంచితనంలో కూడా విశ్వాసాన్ని పెంపొందిస్తుంది, "అహింసాసిద్ధాంతాన్ని ఆదరించడాయ సిద్ధమైనది అటు తరువాత ఆయన మత కలహాలను ఎదుర్కొనవలసి వచ్చినప్పుడు సంప్రదాయ సిద్ధమైన మతాన్ని ఆవలపెట్టాడు. అంతేకాక,ఆయన మానవులలోని స్వేచ్ఛా సంకల్పాన్ని ప్రోత్సహించాడు. అతనిలోని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాడు. "నాలో నాకు విశ్వాసం కలదు. కనుక నేను అణచవానికి వీలులేని ఆశావాదిని. అయితే, ఇది అహంకారంగా కనిపించడం లేదా? కాని, అత్యంత వినమ్రుడనై నేను ఈ మాట అంటున్నాను. నానుంచి ఎంతో ఆశిస్తున్నాను కాబట్టే. నేను ఆశావాది'నని ఒకసారి గాంధీజీ అన్నాడు.

మానవునిస్వేచ్ఛలో విశ్వాసం అతనిలోని మంచితనంలో కూడా విశ్వాసాన్ని పెంపొందిస్తుంది, "అహింసాసిద్ధాంతాన్ని ఆదరించ

శ్రీ
గోరా

దాయ సిద్ధమైనది అటు తరువాత ఆయన మత కలహాలను ఎదుర్కొనవలసి వచ్చినప్పుడు సంప్రదాయ సిద్ధమైన మతాన్ని ఆవలపెట్టాడు. అంతేకాక,ఆయన మానవులలోని స్వేచ్ఛా సంకల్పాన్ని ప్రోత్సహించాడు. అతనిలోని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాడు. "నాలో నాకు విశ్వాసం కలదు. కనుక నేను అణచవానికి వీలులేని ఆశావాదిని. అయితే, ఇది అహంకారంగా కనిపించడం లేదా? కాని, అత్యంత వినమ్రుడనై నేను ఈ మాట అంటున్నాను. నానుంచి ఎంతో ఆశిస్తున్నాను కాబట్టే. నేను ఆశావాది'నని ఒకసారి గాంధీజీ అన్నాడు.

మానవుడు స్వయం పాలితుడని, స్వపరిపాలన అంటే తప్పులు చేయడానికి అధికారంతోపాటు వాటిని సరిచేయడానికి అవకాశం కూడా నని అయన చెప్పారు. కార్యావరణను పుష్కమించవసిందిగా ఇది అయన ధైర్యంగా ఇచ్చిన పిలుపు ప్రతి వ్యక్తి తనకు తాను ఒక శాసనమే అనుకుంటాడని అయన అన్నారు.

"పొరపాటు చేయడం పొరపాటు కాదు. ఎందువల్లనంటే, పొరపాటు అని తెలిసి ఎవ్వరూ చేయరు, కాని పొరపాటు అని తెలుసుకున్న తరువాత దాన్ని సరిచేయకపోవడం పొరపాటు. పొరపాటు జరుగుతుందని మనం భయపడితే, మనం ఏమిచేయగలం"మని ఆయన నాతో అన్నాడు కార్యక్రమానికి పుష్కమించడం వల్ల తప్పులు సరిదాగలవని ఆయన అభిప్రాయపడ్డాడు.

"మనం సరైన విధంగా జీవించడం ప్రారంభిస్తే మూడు నమ్మకాలు, అవాంతరీయమైన విషయాలు వాటంతట అవే తొలగిపోగలవు; ఏ విశ్వాసం వున్నా ఏమీ బాధ లేదు, కాని, ఏదో వని చేయడమే ముఖ్యం. మనం ఇందులు ఉన్నామని తే ఈ విశ్వాసం దానంతట అదే సరిపడుతుంది." అని ఆయన నుడివారు.

అపారమైన ఆత్మవిశ్వాసం, సాహసోపేతమైన క్రియాత్మక శక్తి వున్నందువల్ల గాంధీజీ సత్యాన్వేషణలో ముందడుగు వేయగలిగాడు. సత్యాగ్రహం ఆయన దృష్టిలో తయారవుతున్న విజ్ఞానశాస్త్రం. తాను వయోవృద్ధుడైనప్పటికీ, తాను అంతర్ముఖంగా పెరుగుతూ మానవీకరిస్తున్న భావం ఆయనకు ఎన్నడూ కలుగలేదు, కాగా తాను ఒక సమస్యపై చెప్పే సమయాలలో చేసిన ప్రకటనలు ఒకేవిధంగా వుండేటం అదు లక్ష్యంకాదు ఒకసారి సత్యమని గోచరించినది ఎప్పుడూ అలాగే వుండాలన్నది అయనలక్ష్యం తత్వపరంగా ఆయన సత్యాన్వేషణలో ముందడుగు వేసుకుంటూ వెళ్ళారు

తత్వశాస్త్ర

ఉస్మానియా విశ్వవిద్యాలయం—అర్ధ శతాబ్దిగా అది సాధించిన అభివృద్ధి

నేడు ఉస్మానియా యూనివర్శిటీ స్వర్ణోత్సవాలు ప్రారంభమౌతున్నాయి ఇవి అక్టోబర్ 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జరుగుతాయి.

1918 సెప్టెంబర్ 22వ తేదీన ఈ ఉస్మానియా యూనివర్శిటీ ఆవతరణను ప్రకటిస్తూ వర్మానా జారీ చేశాడు. ఈ యూనివర్శిటీకి దాని స్థాపకుడైన ఏడవ నిజాం నవాబ్ మీర్ ఉస్మాన్ అలీఖాన్ పేరు పెట్టబడింది. అసలు ఇలాంటి యూనివర్శిటీని నెలకొల్పాలన్న ఉద్దేశం ఆ తరువాత హైదరాబాద్ సంస్థానం ప్రధాన మంత్రి అయిన సర్ అక్బర్ హైదరీకి కలిగింది. హైదరాబాద్ నగరం కాస్మాపాలిటన్ స్వభావంలో స్వభావానికి తగినట్టు ఒక యూనివర్శిటీ ఏర్పడాలని ఆయనలక్షించారు

మొదటి పదహారు సంవత్సరాలలోను ఈ యూనివర్శిటీ అబిడ్ రోడ్డులో గన్ ఫౌండ్రీ సమీపంలోని భవనాలలో నెలకొల్పబడింది. ఇంట నగరాల మధ్య 81 హెక్టార్ల స్థలాన్ని చేకరించి, అక్కడ శాశ్వతిక భవనాలను నిర్మించారు. 1934 లో యూనివర్శిటీ ఈ కొత్త భవనాలకు తరలించబడింది.

ఆ సమ్మట ప్రపంచంలోని యూనివర్శిటీల నిర్మాణ విధానాలను క్షుణ్ణంగా పరిశీలించిన మీదట శిల్పులు ఈ యూనివర్శిటీ భవనాల కోసం చక్కటి భవనాలను నిర్మించారు. 1939 లో కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ భవనం తయారైనది. ఇది సుందరమైన భవనం.

ప్రారంభం నుంచి కూడా ఈ యూనివర్శిటీ అనేక విషయాలలో అద్భుతమైనది. ఆనాడు బోధన భాష ఆయిన ఇంగ్లీషును కాదని ఈ యూనివర్శిటీ ఉర్దూను బోధన భాషగా నిర్ణయించింది

1948 లో హైదరాబాద్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో విలీనమైనప్పుడు ఉస్మానియా తన పునాదులపై కొత్త రూపు రేఖలు దిద్దుకున్నది. బోధన భాషగా ఉర్దూ స్థానాన్ని ఇంగ్లీషు ఆక్రమించింది. నేడు దానికి అనుబంధమైన అనేక కాలేజీలు ఇంగ్లీషులోనే బోధిస్తుండగా. ఒక కాలేజీ హిందీలోను, ఒక కాలేజీ ఉర్దూలోను బోధిస్తున్నాయి తెలుగు బోధనా భాషగాగల కాలేజీ కూడా కిందటి సంవత్సరం ఆవతరించింది భారతదేశంలోని ఇతర ప్రాంతాలనుంచి ప్రొఫెసర్లు ఈ యూనివర్శిటీకి రావడానికి అవకాశం కల్పించబడింది. పెక్కుమంది అభ్యుదయ కాముకులైన వైస్-ఛాన్సలర్లు ఈ యూనివర్శిటీ అభివృద్ధికి కృషిచేశారు. సాధారణంగా ఏ యూనివర్శిటిపైన ఆయినా దాని వైస్-ఛాన్సలర్ ప్రభావం వడక తప్పదు. 1957 లో తాను వైస్-ఛాన్సలర్ అయినప్పటి నుంచి ఇప్పటి వైస్-ఛాన్సలర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డి ఈ యూనివర్శిటీ అభివృద్ధికి తన శక్తికొలది కృషి చేసి. దానికి ఇప్పటి రూపురేఖలు దిద్దటం ప్రముఖ పాత్ర వహించారు.

1964లో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం చేసిన గ్రంథాలయ భవనం

సాధించిన అభివృద్ధి

విద్యారంగంలో ఈ యూనివర్శిటీ విశేషమైన అభివృద్ధిని సాధించింది. తెలంగాణాలోని తొమ్మిది జిలాలలో ఉన్నత విద్యా వ్యవస్థను పర్యవేక్షించే బాధ్యత దీనిపై వున్నది. నేడు దీనికింద 74 కాలేజీలు వున్నాయి. వీటిలో పన్నెండుగు ప్రధాన కేంద్రంలోనివి. మిగిలినవి అనుబంధ కళాశాలలు. 1968లో విద్యార్థుల సంఖ్య 43,245. కిందటి రెండు సంవత్సరాలలో విద్యార్థుల సంఖ్య రెట్టింపు అయింది. వీరిలో 7. 478 మంది మహిళలు. నేడు 49 సబ్జక్టులలో అది బాచిలర్ డిగ్రీలను, 46 సబ్జక్టులలో మాస్టర్ డిగ్రీలను, 30 సబ్జక్టులలో పి. హెచ్. డి. డిగ్రీలను, పది సబ్జక్టులలో డిప్లమాలను, పదకొండు సబ్జక్టులలో పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీలను ఇస్తున్నది. ఫ్రెంచి, జర్మన్, రష్యన్ భాషలలో అది జూనియర్, సీనియర్ డిప్లొమాలను ఇస్తున్నది. ఇంజినీరింగ్ యూనివర్శిటీ కోర్సులకు చెందిన అనేక సబ్జక్టులలో ఇది ప్రవేశ పరీక్షలను, ఉస్మానియా మెట్రిక్యులేషన్ పరీక్షలను నిర్వహిస్తున్నది. అది ఇంతవరకు 38 ప్రముఖ వ్యక్తులకు ఆనరరీ డాక్టరేట్ డిగ్రీలను ప్రసాదించింది.

అణుశక్తి సంఘం రూపొందించిన రేడియేషన్ జెనెటిక్స్ ప్రాజెక్టును ఈ యూనివర్శిటీ చేపట్టింది. ఇందు నిమిత్తం ఇంగ్లండ్‌లోని హార్వెల్ నుంచి అనేక చిట్టెళుకలు తీసుకురాబడ్డాయి.

ఈ యూనివర్శిటీకి చెందిన అనేక శాఖలలో విస్తృతమైన పరిశోధనలు సాగుతున్నాయి. ప్రయోగాత్మక జగోళశాస్త్రంలో శిక్షణ నివ్వడానికి, పరిశోధనలు జరపడానికి యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ వారు దీన్ని అఖిలభారత కేంద్రంగా ఎన్నుకున్నారు. మొత్తం ఆగ్నేయాసియాలోనే పెద్దదైన 48 అంగుళాల టెలిస్కోప్‌ను ఈ యూనివర్శిటీకి చెందిన నిజామియా అబ్జర్వేటరీ మిత్రం రంగంపూర్‌లో నెలకొల్పారు.

ఈ యూనివర్శిటీ రాష్ట్రస్థాయిలోనిదే అయినప్పటికీ, దీనికి విదేశాలలోని పెద్ద పెద్ద యూనివర్శిటీలతోను, విద్యాసంస్థలతోను సన్నిహిత సంబంధాలు వున్నాయి. అమెరికన్ శాంతిసేన సభ్యులు రెండు సంవత్సరాలపాటు అధ్యయనం చేయడానికి ఈ యూనివర్శిటీ ఇండియా మొత్తంలో మొదటగా అనుమతినిచ్చింది. వీరిని యూనివర్శిటీలోని వివిధ శాఖలలో బోధనకు వినియోగించారు.

ఉస్మానియా యూనివర్శిటీలో తమ భాషలు నేర్చడానికి రష్యా. ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీలు తమ ప్రొఫెసర్లను పంపిస్తున్నాయి. అమెరికాలోని మిన్నెసోటా యూనివర్శిటీవారికి. ఈయూనివర్శిటీవారికి ప్రొఫెసర్ మార్పిడి కార్యక్రమం వుంది.

ఇండియా. రష్యాల మధ్య ఒప్పందం ఫలితంగా ఒక రష్యన్ గమల ప్రొఫెసర ఈ యూనివర్శిటీలో చేరారు. అలాగే ఈ యూనివర్శిటీ నుంచి కొందరు అధ్యాపకులు రష్యా వెళ్ళారు.

టూగోళ్రశాస్త్రంలో పరిశోధనలో పరస్పర సహకారానికి ఫ్రాన్స్‌లోని స్ట్రాస్‌బర్గ్ యూనివర్శిటీలో ఉస్మానియా యూనివర్శిటీకి ఒప్పందం జరిగింది. స్ట్రాస్‌బర్గ్ యూనివర్శిటీకి చెందిన ప్రొఫెసర్లు ఇక్కడ పరిశోధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉస్మానియా యూనివర్శిటీకి విదేశాల నుంచి కూడా విద్యార్థులు బాగా వస్తున్నారు. అఫ్ఘనిస్తాన్, ఇథియోపియా. ఇరాన్. జపాన్, మలేసియా. మారిషస్. నేపాల్. సోమాలియా, స్వాజీలాండ్, టాంజానియా, ఉగాండా, అమెరికా, యుగోస్లావియానుంచి విద్యార్థులు వచ్చారు.

యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ ఋణ సహాయం ఫలితంగా ఈ యూనివర్శిటీ ఆవరణలో అనేక భవనాలు లేస్తున్నవి. ఇక్కడ ఒక బ్యాంకి, ఒక పోస్టాఫీసు. ఒక అనుమతి, అట స్థలం, స్టాఫ్ రిక్రియేషన్ క్లబ్. స్విమ్మింగ్‌పూల్. ఏర్పాటయినవి. ఈ ప్రాంతంలో వుండేవారికి ఒక కోఆపరేటివ్ స్టోర్స్ కూడా వుంది.

ఈ కాంపస్‌లో ఎనిమిది హాస్టల్సు వున్నాయి. వీటిలో ఒకటి మహిళలది.

ఉస్మానియా వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి ఎస్ రెడ్డి

ఈ హాస్టల్సులో వెయ్యిమంది విద్యార్థులకు అవకాశం వుంది. అధ్యాపకులకు. ప్రొఫెసర్లకు. రీడర్లకు లెక్చరర్లకు. ఎన్.జి.ఓ లకు నివాస గృహాలు కూడా వున్నాయి. కొంతమంది పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ఒక హాస్టలు ఇటీవలనే నిర్మించబడింది.

125 వేల సంపుటాలు పెట్టడానికి కొత్త లైబ్రరీభవనానికి 1963లో అప్పటి రాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం చేశారు. ఈ భవనం అత్యంత సుందరమైనది. ఇక్కడ నిర్మించిన టాగోర్ సెంటెనరీ థియేటర్ చాలా బాగుంటుంది, ఇంకా ఇక్కడ అనేక సుందర భవనాలు వున్నాయి.

ఈ కాంపస్‌లో డ్రామా క్లబ్. కెమెరా క్లబ్, పెయింటింగ్ క్లబ్. ఫిలింక్లబ్. రీడింగ్ క్లబ్, డిబేటింగ్ క్లబ్, మ్యూజిక్ క్లబ్ మొదలైనవి వున్నాయి.

ఈ ఉస్మానియా యూనివర్శిటీ దిన దినాభివృద్ధి చెందుతూవుండడం ఆంధ్రవాడికు గర్వకారణం.



కడచిన జులై 27వ తేదీన గవర్నరు శ్రీ ఇందూభాయి దేశాయి ప్రారంభోత్సవం చేసిన టాగోర్ ఆడిటోరియం దీని నిర్మాణానికి 15 లక్షలు వ్యయమైంది

రష్యాలో గాంధి ఉత్సవాలు ప్రారంభం

మాస్కో, అక్టోబర్ 4—గాంధీ శత జయంతి ఉత్సవాలు మొన్న సోవియెట్ యూనియన్‌లో ప్రారంభమైనాయి.

ఈఉత్సవాల ప్రారంభానికి సంకేతంగా అధికారికంగా విందు ఏర్పాటు జరిగింది.

సోవియెట్ విదేశాంగ శాఖ ఉపమంత్రి పీర్యూనిన్ మాట్లాడుతూ "ప్రపంచ ప్రజలకి మహాత్ముడు ప్రియమిత్రుడుగా సోవియెట్ యూనియన్‌కు తెలుసు. గాంధీ శత జయంతి ఉత్సవాలు ప్రపంచమంతటా జరగడంపై సోవియట్ ప్రజలు, ప్రభుత్వం ఆనందాన్ని వెలిబుచ్చుతున్నది" అని అన్నారు.

ఈ విందుకు భారత రాయబారి శ్రీశేవల్ సింగ్, భారత, రష్యా దేశాల మైత్రీసంఘ అధ్యక్షుడు శ్రీ కె. పి. యస్. మీనన్ హాజరైనారు.

సోవియెట్ వార్తాసంస్థ నవోస్తీ కూడా ఒక విందును ఏర్పాటుచేసింది. ఆ వార్తా సంస్థ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ "మహాత్మాగాంధి ఇండియా స్వాతంత్ర్యం కోసం పోరాడిన వ్యక్తి మాత్రమే కాదు మానవాళి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు అనువు లర్పించిన మహానుభావుడు. రష్యాలో కూడా ఆయన ఉత్సవాలు వేడు ప్రారంభమవడానికి మేము అనందిస్తున్నాము" అని అన్నారు.

సోవియెట్ యూనియన్‌లో ఈ ఉత్సవాలకు సంబంధించిన వార్తలను నవోస్తీ ప్రచురించగలదని ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

మానవాళి ప్రగతికి గాంధీజీ కృషి

ఆరబ్ రిపబ్లిక్ అగ్రనాయకుల జోహార్లు

కయిరో, అక్టోబర్ 4— మానవాళి ప్రగతికి మహాత్మా గాంధీ చేసిన అసమాన కృషికి ఆరబ్ రిపబ్లిక్‌లో గాంధీ శత జయంత్యుత్సవాలు ప్రారంభం సందర్భంగా ఏర్పాటైన సభలో ఆరబ్ రిపబ్లిక్‌కు చెందిన అగ్రనాయకులు జోహార్లు అర్పించారు.

సమైక్య ఆరబ్ రిపబ్లిక్ సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ ధరాబీట్ ఒకాసా, ఆరబ్ లీగ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అబ్దేల్ హసానా, ప్రభృతులు గాంధీజీ జీవితం అందరికీ మార్గదర్శకం కావాలని ఉద్ఘాటించారు.

ఢిల్లీలో మాజీ ఆరబ్‌లీగ్ రాయబారి శ్రీ క్లోవిస్ మక్సాద్ మాట్లాడుతూ భారతీయ సమాజంలో అసమానతలను రూపుమాపడానికి గాంధీజీ తీవ్ర కృషి సల్పారని అన్నారు.

మెక్సికో ఒలింపిక్ క్రీడలు

విద్యార్థుల అల్లర్లు అంతరాయం కలిగించకపోవచ్చు

మెక్సికో, అక్టోబరు 4—అక్టోబరు 12 న ఇక్కడ ప్రారంభంకానున్న ఒలింపిక్ క్రీడలు విద్యార్థుల అలర్ల మూలంగా అవినేయడం జరగదని మామూలు కార్యక్రమం ప్రకారం జరుగుతాయని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ అధ్యక్షులు యావరీ బ్రుందేజ్ నిన్న ఇక్కడ వెల్లడించారు.

ఒలింపిక్ కమిటి కార్యవర్గ రహస్య సమావేశం అనంతరం శ్రీ బ్రుందేజ్ ఈ విషయం ప్రకటించారు.

26 మంది మరణానికి కారణమయిన అల్లర్ల దృష్ట్యా క్రీడా కార్యక్రమాల ప్రారంభంపై వ్యాఖ్యానించమని కోరగా అందుకు ఆయన నిరాకరించారు.

అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ మెక్సికన్ ఉపాధ్యక్షులు జనరల్ జోస్‌క్లార్క్ ఫ్లోరెస్, ఈ సమయంలో అల్లర్లు చెలరేగడం దురదృష్టకరమన్నారు. అయినా ఒలింపిక్ క్రీడలకు, వీటికి సంబంధలేదని ఆయన పేర్కొన్నారు.

ఒలింపిక్‌కు ఎట్టి ఆటంకం వుండబోదని తాను నమ్ముతున్నట్టు ఒక బ్రిటిష్ పత్రికుడు అన్నారు.

మెక్సికన్ సైనిక అధికారులలో ముఖ్యులు జనరల్ జోస్ హెర్నాండెజ్ టోవెర్ అల్లర్ల సందర్భంగా తీవ్రంగా గాయపడ్డారు. ఆయనకు అత్యవసరంగా శస్త్ర చికిత్స జరిగింది. పరిస్థితి కొంత సంతృప్తికరంగా వున్నట్టు తెలుస్తున్నది.

ఒలింపిక్ క్రీడాస్థలానికి 25 మైళ్ళ దూరంలో వున్న ఒక ప్రాంతంలో అల్లర్లను బట్టి విద్యార్థులే కాక ఇతరులు చాలమంది ప్రదర్శనలో పాల్గొంటున్నట్టు విదితమవుతున్నది.

వీధులలో పోరాటం సందర్భంగా వేయి మందిని అరెస్టు చేసినట్టు ప్రభుత్వం ప్రకటించింది.

క్రీడలు రద్దుచేస్తార్న వదంతులు ఒలింపిక్ కేంద్రంలో వ్యాపించాయి.

మెక్సికన్ ఆర్గనైజింగ్ కమిటీ ప్రారంభోత్సవ వేడుకలను రద్దుచేసే సూచన లున్నట్టు ఒక బ్రిటిష్ అధికారి వెల్లడించారు

అయిదు వందల మంది క్రీడాకారులతో, లక్ష మంది ప్రేక్షకులతో క్రిక్కిరిసి వుండే స్టేడియంలో ఏ విపరీత సంఘటన అయిన జరగవచ్చునని భయపడుతున్నారు.

ప్రేక్షకులు లేకుండానే క్రీడలు నిర్వహించాలని కొందరు అధికారులు సూచించారు.

భారత్ భారీ విద్యుత్ పరికరాల కర్మాగారాన్ని కేంద్రమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ సందర్శించినట్టు తిరుచునాపల్లి వార్త.

ఇండియా, రష్యాల మధ్య విద్యావిషయక ఒప్పందం

సోవియెట్ యూనియన్‌లో 15 మంది భారతీయ నిపుణుల పర్యటనకు అవకాశం

న్యూఢిల్లీ, అక్టోబరు 4—

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ప్రతినిధులు, సోవియెట్ దౌత్య కార్యాలయ ప్రతినిధుల మధ్య నిన్న ఇక్కడ ఒక ఒప్పందం కుదిరింది

ఈ ఒప్పందం ప్రకారం పదిహేను మంది భారతీయ నిపుణులు నెల రోజుల పాటు సోవియెట్ యూనియన్‌లో పర్యటిస్తారు. అక్కడవున్న సమయంలో అదే రంగంలో అమలుజరుగుతున్న విద్యా ప్రణాళికలను, ఎత్తకాలను, శాస్త్రీయ పరిశోధన కార్యక్రమాలను ఆ పరిశోధకులు పరిశీలిస్తారు భారతదేశానికి సరఫరాచేసే లేబొరేటరీ పరికరాలను కూడా పరీక్ష చేస్తారు. భారత దేశంలో నిర్మించ తలపెట్టిన నాలుగు విషిష్ట విద్య, శాస్త్రీయ సంస్థలకు ఆ పరికరాలు సరఫరా చేస్తారు. ఈసంస్థలను బొంబాయి ఖరగ్‌పూర్, హైదరాబాద్, బెంగుళూరులో ఏర్పాటుచేస్తారు.

విమానాల నిర్మాణం, మెటలర్జీ, జియోఫిజిక్సు, ఆటోమేషన్ సంస్థల ఏర్పాటుకు భారతదేశానికి సోవియెట్ యూనియన్ యిచ్చే అప్పులో నుంచి వ్యయం చేస్తారు. గత మార్చి నెలలో ఇండో-సోవియెట్‌ల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ఓలాయ్ వద్ద మెటలర్జీ కొరకు ఏర్పాటు చేసే సాంకేతిక పాఠశాలల ఏర్పాటుకు. హరిద్వార్ వద్ద ఏర్పాటుచేసే భారీ యంత్రాల పరిశ్రమకు, బరోడావద్ద నిర్మించే ఇనుము, సహజ వాయువుల పరిశ్రమలకు కూడా సోవియెట్ సహకారం ఉంటుంది.

రష్యాలో పర్యటించబోయే పదిహేను మంది నిపుణులలోను ఎనిమిది మంది ఈ నెలలో మాస్కో బయలుదేరి వెళ్తారు. మిగిలినవారు వచ్చే సంవత్సరం ఏప్రిల్ మే నెలలో వెళ్తారు.

మొదటి బృందంలో ప్రొఫెసర్ వి.ఎల్. ఎస్. భీమశంకరం, శ్రీ పై. జె. రావు (ఉస్మానియా విశ్వ విద్యాలయానికి చెందినవారు). ఖరగ్‌పూర్ టెక్నిలాజికల్ సంస్థకు చెందిన ప్రొఫెసర్ పి. ఆర్. దార్, శ్రీ సి. బెనర్జీ, బెంగుళూరులోని సైన్సు సంస్థకు చెందిన డైరెక్టర్ శ్రీ ఎస్. ధవాన్, శ్రీ హెచ్. ఎన్. రామచంద్రరావు శ్రీ బి. ఎల్. దీక్షితులు వుంటారు.

సాబాలో ఉద్రిక్త పరిస్థితి

మలేసియా ప్రతినిధి వివరణ

కొలాలంపూర్, అక్టోబర్ 4—ఫిలిప్పీన్స్ సైనికుల కవ్వింపు చర్యలకు రెచ్చిపోవలదని. అయితే, ఎటి పరిస్థితినైనా ఎదుర్కొనడానికి సిద్ధంగా వుండాలని తమ సాయుధ దళాలకు ఆదేశాలిచ్చినట్టు మలేసియా ప్రధాని టుంకుఅబ్దుల్‌రహ్మాన్ నే దిక్కడ చెప్పారు.

సాబాలో మూడు రోజులు పర్యటించి వచ్చిన అనంతరం పత్రికల వారితో మాట్లాడుతూ.సాబా చుట్టుప్రక్కలఫిలిప్పీన్స్ కవ్విస్తున్నప్పటికీ ప్రశాంతంగా వుండవలసిందిగా తమ సేనలు ఆదేశించినట్టు ఆయన తెలియజేశారు.

సముద్రతీరంలోని తమ సేనలపై ఫిలిప్పీన్స్ యుద్ధ విమానాలు తరచు తిరుగుతున్నవని మలేసియా ప్రధాని వివరించారు.

మలేసియా-ఫిలిప్పీన్స్ శిఖరాగ్ర సభ

ప్రెసిడెంట్ మార్కోస్ సూచన

మనిలా, అక్టోబర్ 4 — మలేసియా. ఫిలిప్పీన్స్‌ల మధ్య ఉద్రిక్తతను సడలించడానికి రెండు దేశాల మధ్య ఉద్రిక్తతను సడలించడానికి రెండు దేశాల శిఖరాగ్ర సభ జరగాలని ప్రెసిడెంట్ ఫెర్డినాండ్ మార్కోస్ నేడు విజ్ఞప్తిచేశారు.

ప్రస్తుతం గెజాలో పర్యటిస్తున్న మార్కోస్ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ. సాబాతో సహా సమస్యను గురించి అయిన మలేసియా ప్రధాని టుంకు అబ్దుల్ రహ్మాన్ తనతో చర్చించ వచ్చునని ఆయన అన్నారు.

40 వేల ఎకరాల బంజరు భూమిని సాగు కిందకు తీసుకురావాలని కేరళ ప్రభుత్వం నిర్ణయించినట్టు త్రివేంద్రం వార్త.

క్షయ నిర్మూలనకు ప్రయివేట్ సంస్థలతో డ్యాటు

రాష్ట్ర ఆరోగ్య మంత్రి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 4— క్షయ వ్యాధిని నిర్మూలించడం అన్నది నిజంగా కఠినమైన పని అని అని, కేవలం ప్రభుత్వ శాఖల చేతనే అది సాధ్యంకావని, కనుక ప్రయివేట్ సంస్థలు టి. బి. కేసులను గుర్తించి వైద్యంకోసం ఆస్పత్రులను పంపాలని రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ మహమ్మద్‌అలీ అన్నారు అన్నారు.

ఆయన నిన్న సాయంత్రం క్షయవ్యాధి నిరోధక సీళ్ళ అమ్మకం ఉద్యమాన్ని ఇండియన్ మెడికల్‌హాల్ అసోసియేషన్ హాలులో ప్రారంభించారు.

రెవిన్యూమంత్రి శ్రీ వి.బి. రాజు అధ్యక్షత వహించారు.

1958-68 లో జాతీయ నమూనా సర్వేవారు సేకరించిన వివరాలనుబట్టి ఇండియాలో ఎక్స్‌రేవల్ల ఆరవై లక్షల క్షయ రోగులు, శ్లేష్మ పరీక్షవల్ల 15 లక్షల రోగులు వున్నారని తేలినట్టు శ్రీ అన్సారీ చెప్పారు.

ఇండియా మొత్తంమీద క్షయరోగులకు 30 వేల ఎకర వసతులు ఆంధ్రప్రదేశ్‌లో మూడు వేలమందికి వున్నాయని శ్రీ అన్సారీ చెప్పారు.

ఈ టి.బి. సీళ్ళ అమ్మకంవల్ల వచ్చిన డబ్బుతో ప్రయివేట్ సంస్థలు దవాఖానాలు ఏర్పరుస్తాయని అంటూ, ఈ సీళ్ళ అమ్మకంలో సహాయానికి స్కూళ్ళు, కాలేజీలలో స్కౌట్ పిల్లలు, గైడ్ గైడ్సు. విద్యార్థి సంఘాలను అభ్యర్థించవచ్చని సలహా ఇచ్చారు.

క్షయ నిర్మూలనలో ఆంధ్రప్రదేశ్ టి. బి. నిరోధక సంఘంవారు చేస్తున్నకృషిని శ్రీ వి. బి. రాజు కొనియాడారు.

వైద్యులకు సమాజంలో పవిత్రమైన విధివిధానం వున్నదని అధికార, అనధికార వర్గాల నన్నింటిని ఈ క్షయ నిర్మూలనకు ప్రేరేపించవచ్చని శ్రీ రాజు అన్నారు.

హైదరాబాద్‌లో ప్లేగు, మలేరియాల నిర్మూలనలో చేసిన కృషినే కనుక చేస్తే రాష్ట్రంలో క్షయను నిర్మూలించవచ్చని పేర్కొన్నారు.

టి. బి. నిరోధక సంఘ కార్యదర్శి డాక్టర్ కె. ఎస్. సోమయ్య విషేధిక నడుపుతారు.

హైదరాబాద్‌లో సంస్కృత తరగతులు

జిజ్ఞాసు సరళార్థ సంస్కృత ప్రచార సమితిచె ప్రారంభం

హైదరాబాద్, అక్టోబరు 4—సంస్కృత భాషలో మన సంస్కృతి పారంపర్యచుంతా నిబిడమై వున్నదని. సంస్కృతాన్ని మనం నడవకపోతే దైనందిన జీవితంలో మనం ఏమో సాధించామని చెప్పుకోలేమని ఆర్థిక శాఖ కార్యదర్శి, ప్రఖ్యాత సంస్కృత పండితులు శ్రీ ఎస్. రమేశన్ మొన్న ఉదయం ఇక్కడ అన్నారు.

ఆంధ్ర యువతీ మండలిలో మొన్న ఉదయం ఆయన జిజ్ఞాసు సరళార్థ సంస్కృత ప్రచార సమితి ఆధ్వర్యాన ఏర్పాటైన సంస్కృత తరగతులను ప్రారంభించారు.

రెండు వందల్మంది నుంచి ఈప్రచార సమితి తరగతులను నిర్వహిస్తున్నది.

నిన్న ప్రారంభమైన తరగతులలో శ్రీయుతులు కప్పగంతుల లక్ష్మణశాస్త్రి ధర్మానందాచార్య, రమణారావుగారు సంస్కృత అధ్యాయనం అవశ్యకతపై ప్రసంగించారు.

యూనివర్శిటి అర్ట్స్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ అర్వేంద్రరావు సభకు అధ్యక్షత వహించారు.

సమితి కార్యదర్శి శ్రీ టి. నరసింహ వందన సమర్పణ కావించారు.

ఆర్థిక విప్లవానికి అణుశక్తి వినియోగం

శాస్త్రవేత్తల విశ్వాసం

సూర్యాపేట, అక్టోబరు 4—

రెండు దశాబ్దాలలో మహత్తరమైన విజయాలను సాధించిన భారతీయ అణుశాస్త్రవేత్తలు, భవిష్యత్తులో అణుశక్తిని వినియోగించి ఆర్థిక విప్లవాన్ని మరింత త్వరితగతిని తీసుకురావాలనే ఆకాంక్షతో వున్నారు

పెక్కు అణు విద్యుత్ కేంద్రాలను మొత్తం దేశంలో విషిష్ట ప్రాంతాలలో నెలకొల్పాలని, ఆ కేంద్రాల పరిసర వ్యవసాయ-పారిశ్రామిక వస్తూత్పత్తి సంస్థలను ఏర్పాటు చేయాలని వారు ఆశిస్తున్నారు.

అణుశక్తిని వినియోగించే సముద్ర జలాలను మంచి నీరుగా మార్చే పెక్కు కర్మాగారాలను ఏర్పాటు చేయవచ్చునని, వాటి ద్వారా మంచి నీటి సమస్యతోపాటు వ్యవసాయానికి నీటిని సప్లయి చేయవచ్చునని. వీరుభూములను బంగారు భూములుగా మార్చవచ్చునని అణుశాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

అణుశక్తి కమిషన్ రూపొందించిన ఈ పథకాలను అమోదించి. సముద్రజలాలను మంచినీరుగా మార్చే కార్మాగారాల నెలకొల్పడానికి సమ్మతించిన పక్షంలో ఇండియా స్వరూపం పూర్తిగా మారిపోగలదనడంలో ఎట్టి సందేహం లేదు.

ఈ పథకాల ద్వారా అతిచౌకగా విద్యుత్శక్తి సప్లయి కాగలదు. విద్యుత్శక్తితో అమోనియా, కాస్టిక్‌క్లోరైడ్ ఉత్పత్తి చేయవచ్చు.

అపారమైన విద్యుత్శక్తితో అవసరమైన నీటి వనరులను ఏర్పాటు చేసుకొనవచ్చు.

ఇండియాలో అణుశక్తి అభివృద్ధిద్వారా వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో విప్లవం సాధించవచ్చునని భావిస్తున్నారు

తారాపూర్ విద్యుత్ కేంద్రం నిర్మాణంతో ఈ దశలో ఇండియా ప్రవేశించినది ఈ కేంద్రం 1969 నాటికి ఉత్పత్తిని ప్రారంభిస్తుంది.

ప్రసిద్ధ అస్సామీస్ రచయిత శ్రీ లక్ష్మీకాంత్ బెజ్బరువా శతజయంత్యుత్సవం సందర్భంగా అక్టోబర్ 5 వ తేదీన విడుదల కానున్న ప్రత్యేక తపాలా బిళ్ళ

జనరల్ అసెంబ్లీలో పలువురు ప్రతినిధులు వాకౌట్

దక్షిణ ఆఫ్రికా విదేశాంగ మంత్రి ఉపన్యాసానికి నిరసనగా

న్యూయార్క్, అక్టోబరు 4—దక్షిణ ఆఫ్రికా విదేశాంగ మంత్రి హెర్హార్డ్ ముల్లర్ నిన్న సమితి జనరల్ అసెంబ్లీలో తన ప్రభుత్వ విధానం ప్రకటించడానికి వేదిక దగ్గరకువెళ్ళగానే పలువురుఆఫ్రికా, ఆసియా కమ్యూనిస్టు దేశాల ప్రతినిధులు సమావేశం నుంచి వాకౌట్ చేశారు.

ఈ వాకౌట్ ప్రదర్శన దక్షిణ ఆఫ్రికా జాతి విభక్షణ విధానానికి వ్యతిరేకంగా చేయబడింది.

ప్రపంచ సమస్యలపై జనరల్ అసెంబ్లీలో దక్షిణ ఆఫ్రికా ప్రతినిధులు ప్రసంగించిన సందర్భంలో అనేక సంవత్సరాల నుంచి అనేక సార్లువా కొట్లు జరిగినా ఇటువంటి చర్య అసెంబ్లీలో జరగడం ఇదే ప్రథమం.

క్రమంగా సీట్లు ఖాళీ అవుతున్నా డాక్టర్ ముల్లర్ తన ప్రసంగాన్ని ఆపలేదు

రొడీషియా సహకారంతో దక్షిణాఫ్రికా రూపొందించిన విధానం దక్షిణ ఆఫ్రికాను సంఘర్షణకు దించిందన్న ఉద్ఘాంట్ వ్యాఖ్యను డాక్టర్ ముల్లర్ విమర్శించారు. దక్షిణాఫ్రికాలో స్పష్టంగా కనిపిస్తున్న విధానాలను మనిషూనీ మారేదుకాయ కప్పుతున్న ఉద్ఘాంట్ వ్యాఖ్యలను డాక్టర్ ముల్లర్ తీవ్రంగా విరసించారు.

125 సభ్య దేశాలు గల సభలో 45 దేశాల నుంచి కేవలంముందికే లెక్కించినందుకు ఆయన ఉద్ఘాంట్‌ను విమర్శించారు.

అయితే దీనిఅర్థం వాకౌట్‌లో 80దేశాల ప్రతినిధులు పాల్గొన్నారని అర్థం కాదు.

సోవియెట్ నాయకులతో చెక్ బృందం చర్చలు

మాస్కో, అక్టోబరు 4—

చెకోస్లొవాకియా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి అలెగ్జాండర్ డ్యూబ్‌చెక్ తనబృందంతో నిన్న ఉదయం ఇక్కడకు వచ్చారు. ప్రాగ్ పట్ల సోవియెట్ నాయకులు కఠిన వైఖరి చూపగలరన్న సూచనలు పొడచూపిన పరిస్థితులలో వచ్చిన వెంటనే క్రెమ్లిన్ నాయకులతో డ్యూబ్‌చెక్ కీలకమైన చర్చలు ప్రారంభించారు.

డ్యూబ్‌చెక్‌తోపాటు ప్రధాని ఆర్డ్రిచ్ సెర్నిక్, స్లోవాక్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి గెస్టావ్ హుసాక్ కూడా వచ్చారు. వీరికి సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు బ్రెజ్నెవ్ విమానాశ్రయ భవనంవద్ద ఆప్యాయంగా ఆలింగనలతో స్వాగతం చెప్పారు.

అయితే సోవియెట్ యూనియన్, చెకోస్లొవాకియాల మధ్య కుదిరిన ఒడంబడికను అమలుపరచడంలో ప్రాగ్ చూపించిన అభివృద్ధి గురించి సోవియెట్ అధికార వార్తా సంస్థలైన ఇజ్వెస్తియా, ప్రావ్దాలు ఆరోపణలు చేశాయి.

ఆ రెండు దేశాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం సోవియెట్ సైన్యాలు చెకోస్లొవాకియా నుంచి క్రమంగా ఉపసంహరించబడతాయి.

మాస్కోలో మీ రెండకాలం వుండగలరని కమ్యూనిస్టు పత్రికా విలేకరులు పత్రికలగా "ఎంతకాలం అవ

గ్రోమికో, డీన్ రస్క్‌లమధ్య ఉన్నత స్థాయి చర్చలు

చెకొస్లొవాకియాపై వార్సా రాజ్యాల జోక్యం అనంతరం మొదటి సమావేశం

న్యూయార్క్, అక్టోబరు 4—

అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్, రష్యా విదేశాంగ మంత్రి గ్రోమికో కలిసి నిన్న ఇక్కడ ఒక గంటసేపు ఉన్నతస్థాయి చర్చలు జరిపారు

చెకొస్లొవాకియాపై వార్సా సంధి రాజ్యాల జోక్యం అనంతరం ఇట్టి చర్చలు జరిగడం ఇదే ప్రథమం.

ఈ సమావేశం న్యూయార్క్‌లోని సోవియెట్ ప్రతినిధివర్గ కార్యాలయంలో జరిగింది.

చర్చలు ముఖ్యంగా మధ్యప్రాచ్య పరిస్థితిపై జరిగినట్టు విశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తున్నది.

అంతకుముందు ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీవద్ద లాంఛనప్రాయంగా జరిగిన సంభాషణల సందర్భంగా ఈ సమావేశం ఏర్పాటుకు నిర్ణయం జరిగినది. ఆ సంభాషణల సందర్భంలోనే డీన్‌రస్క్ చెకొస్లొవాకియాపై వార్సాకూటం రాజ్యాల జోక్యంపట్ల విరసన తెలియజేశారట.

గ్రోమికో న్యూయార్క్ వచ్చిన 24 గంటలకే ఈ సమావేశం జరగడంబట్టి చెకొస్లొవాకియా పరిస్థితివల్ల ప్రాచ్య పశ్చిమ దేశాల సామరస్య సాధనలో ఇరు దేశాలకు వున్న విశ్వాసం తగ్గలేదని తేలుతున్నట్టు కొన్నివర్గాల ద్వారా తెలుస్తున్నది.

లాటిన్ అమెరికా పర్యటన సందర్భంలో మాంటివిడియోలో ఉరుగ్వే ప్రెసిడెంటు డాక్టర్ జార్జి పాచెకో అరెకోను ప్రధాని ఇందిరాగాంధి కలుసుకున్నప్పటి చిత్రం

మధ్యంతరం ఎన్నికలలో ఎస్. ఎస్. పి. వైఖరి

శ్రీ రామ్‌సేవక్ యాదవ్ వివరణ

న్యూఢిల్లి, అక్టోబర్ 4—ఉత్తరప్రదేశ్, తదితర రాష్ట్రాలలో జరగనున్న మధ్యంతరం ఎన్నికలలో కాంగ్రెసేతర ఓట్లు చీలకుండా వుండడానికి సంయుక్త సోషలిస్టు పార్టీ ఏకపక్షంగా చర్య గైకొనగలదని ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్‌సేవక్ యాదవ్ నేడిక్కడ చెప్పారు.

ఎన్నికల సర్దుబాటు విషయమై కాంగ్రెసేతర ఎఫెల మధ్య జరుగుతున్న చర్చలలో పురోభివృద్ధిని గురించి ప్రశ్నించగా స్వతంత్ర, కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టు పార్టీ అభ్యర్థులు గత ఎన్నికలలో గెలిచిన నియోజక వర్గాలలో అభ్యర్థులను నిలబెట్టవలదని తమ రాష్ట్ర శాఖలను కోరినట్టు శ్రీ యాదవ్ చెప్పారు.

అయితే జనసంఘం విషయంలో అట్టి ఏర్పాటు లేదు. ఉత్తర ప్రదేశ్‌లో ఎన్నికల సర్దుబాట్లను ఇప్పటివరకు జనసంఘం అంగీకరించకపోవడమే దీనికి కారణమని శ్రీ యాదవ్ చెప్పారు

మధ్యంతరం ఎన్నికలకు ముందుగానే ఏదో ఒక ఒప్పందం కుదరగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

బీహార్‌లో పి ఎస్, పి లోక తాంత్రిక దళ్‌ల మధ్య కుదిరిన ఒప్పందంవల్ల మీ పార్టీ వైఖరి ఏమిటని ప్రశ్నించగా, తమ పార్టీ ద్వైపాక్షిక ఒప్పందాలకు వ్యతిరేకి అని, ఆ రాష్ట్రంలో కూడా కాంగ్రెసేతర ఎఫెల మధ్య ఒప్పందం కుదరగలదని తాము ఆశిస్తున్నామని శ్రీ యాదవ్ తెలియజేశారు.

మొయిన్ ఉద్దౌలా క్రికెట్ ప్రారంభం

హైదరాబాద్‌చే నాలుగు వికెట్లకు 321

హైదరాబాద్, అక్టోబర్ 4—నేడిక్కడ ప్రారంభమైన మొయిన్ ఉద్దౌలా గోల్డ్‌కప్ క్రికెట్ టోర్నమెంటులో హైదరాబాద్ జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 321 పరుగులను స్కోరు చేసింది

ఎటౌడీ బ్యాట్ (55 పరుగులు) చేస్తున్నాడు. ఈ 55 పరుగులలో ఏడు బౌండరీలు వున్నాయి అంబర్ రామ్ మూడు వికెట్లకు 33 పరుగులను సాధించాడు

హైదరాబాద్ జట్టులో మొదటిగా బ్యాటింగ్ ప్రారంభించిన కృష్ణమూర్తి (49). జయంతీలాల్ (43) తమ జట్టుకు 90 పరుగులను సాధించారు ఎటౌడీ నవాబ్, ఎం. ఎల్. జయసింహ మరి 50 పరుగులను చేర్చారు.

ఇందిరా గాంధి వివరణ

(1 వ పేజీ తరువాయి)

అనేక ఉమ్మడి ఒప్పందాలు ఉన్నాయని ఆయన చెప్పారు

రాజకీయ సంబంధాలు సరిపోవడం, ఆర్థిక రంగంలో కూడా కలిసి పని చేయడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు.

ప్రధాని కార్యక్రమం

భారత ప్రధాని చిలీలో అధికార పర్యటన సందర్భంలో రెండవ రోజున ఊరేగింపు సన్నాహ కార్యక్రమం ఏర్పాటుచేయబడింది

చిలియన్ విదేశాంగ మంత్రితో చర్చలు జరపడంతోపాటు, ఆమె చిలీదేశపు ప్రధాన న్యాయమూర్తిని, అధినేత అనుచరులను కలుసుకున్నారు

చిలీ ప్రథమ ప్రెసిడెంట్ జాతీయ వీరుడు అయిన బర్నార్డ్ సమాధిపై ఆమె పుష్పగుచ్ఛం ఉంచారు తరువాత కాంగ్రెసు ఉభయ సభలను సందర్శించారు తరువాత సుమారు పదిహేడు కిలో మీటర్ల దూరంలో వున్న గ్రామీణ ప్రాంతంలో చిలియన్ వ్యవసాయ శాఖ మంత్రి యిచ్చిన విందుకు హాజరయారు

ప్రధాని కార్యక్రమంలో మార్పు

పెరూలో గడపవలసిన నాలుగురోజుల కార్యక్రమం రద్దుకావడంతో, ఆ సమయాన్ని ఎక్కడ గడిపాలనే విషయం గురించి భారతీయ అధికారులు నేడు చర్చిస్తున్నారు పెరూలో ప్రభుత్వాన్ని సైనిక తిరుగుబాటుద్వారా ఉన్నకూలదోయడం మూలంగా ప్రధాని తన పెరూ పర్యటన కార్యక్రమాన్ని రద్దుచేసుకున్నారు.

నేపా న్యూస్ ప్రింట్ ఉత్పత్తి పెరుగుదల

కేంద్ర మంత్రి శ్రీ షా వివరణ

జలంధర్, అక్టోబరు 4 — దేశంలో నేపా న్యూస్ ప్రింట్ ఉత్పత్తి ఈ ఏడాదిలో 30 వేల నుంచి 75 వేల టన్నులకు పెరిగినట్టు రేడియో, సమాచారశాఖ మంత్రి శ్రీ కె. కె. షా నేడిక్కడ చెప్పారు.

న్యూస్‌ప్రింట్ ఫాక్టరీల ఉత్పత్తి పెరుగుదలవల్ల దేశంలో పత్రికల న్యూస్ ప్రింట్ అవసరాలు తీరగలవని, న్యూస్ ప్రింట్ దిగుమతులను పెంచవలసిన అవసరం లేదని ఆయన తెలియజేశారు.

హిమాచల్ ప్రదేశ్‌లో న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీని నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించినదని. ఇది చతుర్థ ప్రణాళిక ముగిసేలోగా ఉత్పత్తి ప్రారంభించ గలదని శ్రీ షా వివరించారు

రబ్బర్ నుంచి కాగితాన్ని తయారుచేసే ఒక పద్ధతిని కేరళ ప్రభుత్వం సూచించినదని ఆయన అన్నారు. ఈ విషయంలో కూడా త్వరలో నిర్ణయం గైకొనగలమని మూడవ న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీని దండకారణ్యంలో నెలకొల్పనున్నట్టు శ్రీ కె. కె. షా వెల్లడించారు.

ఎ. ఐ. సి. సి. సమావేశం వాయిదా

కాంగ్రెసు అధ్యక్షునికి బెంగాల్ పి. సి. సి. కార్యదర్శి లేఖ

కలకత్తా, అక్టోబర్ 4— ఏనాటికో నవంబర్ 5, 6 తేదీలలో జరగనున్న ఎ. ఐ. సి. సి. సమావేశాన్ని వాయిదా వేయాలని ఎత్తిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కోరింది.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పకు పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యదర్శి ఒక లేఖద్వారా పశ్చిమబెంగాల్‌కు చెందిన కొంతమంది ఎ.ఐ.సి.సి. సభ్యులు మధ్యంతరం ఎన్నికల దృష్ట్యా ఎ.ఐ.సి.సి. సమావేశానికి హాజరు కాజాలరని అందువల్ల ఎ.ఐ.సి.సి. సమావేశాన్ని వాయిదావేయాలని ఆయన తన లేఖలో కోరారు.

పెరూలో కొత్త ప్రభుత్వం

తిరుగుబాటుపట్ల అమెరికా అధికార వర్గాలవారు తమ వ్యక్తిగత అసంతృప్తిని ప్రకటించారు.

కొత్త సైనిక నాయకత్వం పశ్చిమ దేశాలకు అనుకూలంగాను, కమ్యూనిస్టు వ్యతిరేకంగాను వుండగలదన్న ఆశాభావం వారు వ్యక్తంచేశారు.

ఫెర్నాండో బెలాండేటెరీ ప్రభుత్వంపై సైనిక తిరుగుబాటు గురించి అమెరికా స్టేట్ డిపార్టుమెంట్ వ్యాఖ్యానించడానికి నిరాకరించింది

కర్నూలు జిల్లా గ్రామంలో హత్య

హైదరాబాద్, అక్టోబరు 4— కర్నూలు జిల్లా నాగులపురంకు చెందిన కమ్యూనిస్టు నాయకుడు శ్రీ గౌస్‌ను నిన్న గ్రామం వెలుపల కొందరు వ్యక్తులు కాల్చి చంపినట్టు ఇక్కడకు అందిన అధికార సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

నాగులపురం, పల్లె గ్రామాలలో కాంగ్రెసువాదులకు, కమ్యూనిస్టులకు మధ్య పెక్కు కాలంగా తగాదాలున్నందువల్ల ఇటీవల పెక్కు హత్యలకు ఆ తగాదా దారితీసినట్టు తెలుస్తున్నది. నిన్న శ్రీగౌస్‌ను కాల్చి చంపిన సంఘటన కూడా అట్టిదేనని తెలుస్తున్నది.

కంభం సంఘర్షణలో మృతుల సంఖ్య రెండుకు పెరుగుదల

హైదరాబాద్, అక్టోబర్ 4— కర్నూలు జిల్లా కంభం గ్రామంలో నిన్న జరిగిన సంఘర్షణలలో మరొకరు మరణించినట్టు ఇక్కడి పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన వార్తలు తెలుపుతున్నవి. దీనితో కంభం సంఘర్షణలో మృతుల సంఖ్య రెండుకు పెరిగింది.

నిన్న పోలీసు కాల్పులలో ఒకరు మరణించడం, మరి ఆరుగురు గాయపడడం పాఠకులకు విదితమే.

పట్టణంలో పోలీసు బందోబస్తును కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారు.

ప్రధాని పెరూ పర్యటన రద్దు

లిమా, అక్టోబరు 4— పెరూ దేశంలో పర్యటనను భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి రద్దు చేసుకోవడానికి విశ్వసించినట్టు అధికార ప్రతినిధి ఏ టి ఐ. విలేకరికి నిన్న రాత్రి చెప్పినట్టు తెలుస్తున్నది

చిలీ ప్రధాని ఎంత కాలం వుండేది. కొలంబియా. వెనిజులాలో కార్యక్రమాలు తిరిగి రూపొందించ బడుతున్నాయని, బహుశా కొలంబియా, వెనిజులాలో మరి కొంతకాలంపాటు ఉండవచ్చునని తెలుస్తున్నది

మొదటినుంచి ఆ దేశాలు మరికొంత కాలం వుండవలసిందని కోరుతున్నాయి.

హింద్ మజ్దూర్ సభ కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, అక్టోబరు 4— నెప్టెంబర్ 19వ తేదీన సమ్మె తరువాత పరిస్థితి గురించి చర్చించే నిమిత్తం హింద్ మజ్దూర్ సభ కార్యవర్గం అత్యవసర సమావేశం ఢిల్లీలో ఈ నెల 13 వ తేదీన జరగగలదని హింద్ మజ్దూర్ సభ అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. గిరి నిన్న ప్రకటించారు.

"సోషలిస్టు కామన్వెల్తును కాపాడడమే మాలక్ష్యం"

చెకొస్లొవాకియాలో రష్యా జోక్యంపై విదేశాంగమంత్రి గ్రోమికో వివరణ

న్యూయార్క్, అక్టోబరు 3—

"సోషలిస్టు కామన్వెల్తును" కాపాడడమే తమ ప్రభుత్వం దృఢ సంకల్పమని సోవియెట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో నేడు సమితి జనరల్ అసెంబ్లీలో స్పష్టం చేశారు

అదే సమయంలో విభిన్న సిద్ధాంతాలు గల ప్రభుత్వాలతో శాంతియుత సహజీవనం కూడా నెరవగలమని ఆయన స్పష్టం చేశారు.

చెకొస్లొవాకియాలో వార్సా సంధి రాజ్యాల చర్య సోషలిస్టు కామన్వెల్తును విచ్ఛిన్నం చేయడానికి పశ్చిమ రాజ్యాలు చేసిన ప్రయత్నానికి వ్యతిరేకంగా గైకొన్న "అత్యరక్షణ చర్య" అని ఆయన వర్ణించారు.

పశ్చిమజర్మనీ కవ్వింపు చర్యలు

పశ్చిమ బెర్లిన్ చుట్టుప్రక్కల ఉద్రిక్తతకు పశ్చిమ జర్మనీదే పూర్తి బాధ్యత అని గ్రోమికో స్పష్టం చేశారు.

యూరప్ మ్యాప్‌ను మార్చడానికి పశ్చిమ జర్మనీ యత్నిస్తున్నదని, ఇందుకు బాధ్యత గల ఏ ప్రభుత్వం సహించజాలదని ఆయన అన్నారు.

అమెరికన్ రక్షణ వ్యయం

సెనెట్ కేటాయింపులు

వాషింగ్టన్, అక్టోబర్ 4 — వచ్చే సంవత్సరం వియత్నాం యుద్ధం వ్యయంతో సహా రక్షణ శాఖ ఖర్చుకింద అమెరికన్ సెనేట్ 7,19,000 లక్షల డాలర్లను కేటాయించింది.

ఈ మొత్తం ప్రెసిడెంట్ జాన్సన్ కోరిన దానికంటె 52000 లక్షల డాలర్లు తక్కువ.

జాండ్-5 రోదసీ నౌక

బొంబాయి, అక్టోబర్ 4— సోవియెట్ రోదసీ నౌక జాండ్-5 ను తీసుకువెడుతున్న ఒక ప్రత్యేక విమానం నేటి ఉదయం ఇక్కడ నుంచి తాష్కెంట్‌కు బయలుదేరి వెళ్ళింది. అక్కడ నుంచి మాస్కోకు తీసుకు వెడతారు.

రోదసీ నౌక ప్రత్యేకంగా భద్రపరచబడి ఒకట్రక్కుమీద నౌకా, వైమానికదళ పోలీసుల బందోబస్తుతో శాంతాక్రజ్ విమానాశ్రయానికి కొనిరాబడింది

రష్యా అధికారుల పర్యవేక్షణ క్రింద దానిని సోవియెట్ విమానంలో చేర్చారు.

న్యూఢిల్లి, అక్టోబర్ 4 — ముప్పై మంది గెజిటెడ్ ఆఫీసర్లు, 194 మంది ఇతర ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన 189 కేసుల దర్యాప్తును 1968 ఆగస్టునెలలో కేంద్ర నేర పరిశోధనాసంస్థ చేపట్టింది.

అస్సాం పి. సి. సి. లో పారిశ్రామిక విభాగం

గౌహతి, అక్టోబర్ 4— స్థానిక పారిశ్రామికులకు సహాయపడే నిమిత్తం అస్సాం ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలో పారిశ్రామిక సమాచార విభాగాన్ని ఏర్పాటుచేస్తారు. పి. సి. సి. లకు ఇలాంటి విభాగాన్ని ఏర్పాటుచేయడం ఇదే ప్రథమం.

ఈ విభాగాన్ని పార్టీయేతర వర్ధతులపై నిర్వహించగలమని పి. సి. సి. ప్రధాన కార్యదర్శి రాట్‌కటాటి చెప్పారు. ఇది చిన్న పారిశ్రామికులు తమ ప్రాతెట్టులను తయారు చేయడానికి, బ్యాంకుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం పొందడానికి తోడ్పడగలదని ఆయన అన్నారు.

అస్సాం యువకులలో విస్ఫృహను రేకెత్తించడానికి ఈ విభాగం తోడ్పడగలదని ఆయన అన్నారు. దీనికి 7 వ తేదీన లాంఛనంగా ప్రారంభోత్సవం చేస్తారు.

రష్యన్ నాయకత్వంలో తీవ్ర విభేదాలు

బుడాపెస్టులో జరిగిన సమావేశంలో మాస్కో తీవ్ర విమర్శలకు గురైనట్టు వార్త

లండన్, అక్టోబర్ 3—

అంతర్జాతీయ విధానాలు, కమ్యూనిస్టు రాజ్యాల మధ్య సంబంధాల విషయంలో సోవియెట్ నాయకత్వంలో తీవ్రమైన చీలికలు వచ్చినట్టు తెలియవచ్చింది

చెకొస్లొవాకియాలో జోక్యం సందర్భంలో క్రెమ్లిన్ నాయకత్వంలో ఏర్పడిన విభేదాలు ప్రాగ్ ప్రభుత్వాన్ని పూర్తిగా లొంగతీసుకొనడంలో విఫలం కావడంతో మరింత ప్రబలినట్టు తూర్పు యూరోపియన్ రాజధానులనుంచి వస్తున్న వార్తలు తెలియజేస్తున్నవి.

ఈ వారాంతంలో బుడాపెస్ట్‌లో జరిగిన కమ్యూనిస్టు పార్టీల సమావేశంలో సోవియెట్ నాయకత్వాన్ని కొంతమంది పూర్తిగా వ్యతిరేకించారని, దాని ప్రభావం కమ్యూనిస్టు నాయకత్వంపై వుండగలదని అనుకుంటున్నారు.

"క్రెమ్లిన్‌లో అంతా సవ్యంగా లేదు" అని తూర్పు కమ్యూనిస్టు రాజధానులలో ఒకరు వ్యాఖ్యానించారు.

మాస్కోలో ప్రస్తుతం జరుగుతున్న చర్చలు చెకొస్లొవాకియా దాడికి ముందు, దాడి జరిగినప్పుడు, ఆ తర్వాత కూడా క్రెమ్లిన్‌తో సన్నిహిత సంబంధాలు కల తూర్పు యూరోపియన్ రాజ్యాలకు ఆందోళనకరంగా వున్నది

మాస్కోలో చెకొస్లొవాకియాతో జోక్యాన్ని వ్యతిరేకించినవారు ఆ తర్వాత పరిణామాలు తమ వాదన సరియైనదని రుజువు చేసినవని, పరిస్థితి అదుపు తప్పకముందే సోవియెట్ విదేశాంగ విధానాన్ని పునఃపరిశీలించాలని ఎట్టుబడుతున్నట్టు తెలుస్తున్నది.

ఒరిస్సాలో పెక్కు ప్రాంతాలలో తుపాను వాతావరణం ఏర్పడినట్టు, ధారవర్షాలు కురుస్తున్నట్టు కటక్ వార్త.

గంగానదిలో పడవ మునక

40 మంది మృతి

బక్సర్ (బీహార్), అక్టోబర్ 3— ఉత్తరప్రదేశ్‌లోని బల్లియా జిల్లాలో విజయదశమి రోజున సుమారు 50 మంది ప్రయాణీకులతో బక్సర్ ఘాట్‌నుంచి భరావలిపైపుకు గంగానదిలో వెడుతున్న పడవ తలక్రిందులైన సంఘటనలో పడవలో వున్నవారిలో 40 మంది మునిగిపోయినట్టు ఇక్కడకు అందిన సమాచారంబట్టి తెలుస్తున్నది.

పదిమంది ప్రయాణీకులు ఈదుకుని ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డారు.

ప్రయాణీకులు దసరా ఉత్సవాలలో పాల్గొన్న పిమ్మట బక్సర్ నుంచి తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన సంభవించింది.

ఇండో-బ్రిటన్ ద్వైపాక్షిక చర్చలు

డిసెంబర్ మొదటి వారంలో ఢిల్లీలో జరగగలవట

న్యూఢిల్లి, అక్టోబర్ 3— ఇండియా, బ్రిటన్‌ల మధ్య డిసెంబర్ మొదటి వారంలో ద్వైపాక్షిక చర్చలు ప్రారంభం కాగలవని నేడిక్కడ అధికార రీత్యా ప్రకటించారు.

బ్రిటిష్ ప్రతినిధి వర్గానికి విదేశాంగ మంత్రి మైకేల్ స్టూవర్ట్ నాయకత్వం వహిస్తారు. భారత ప్రతినిధి వర్గానికి విదేశాంగ శాఖ స్టేట్ మంత్రి శ్రీ వి. ఆర్. పగత్ అధ్యక్షత వహిస్తారు.

ఇండియా, బ్రిటన్‌లు ద్వైపాక్షిక చర్చలు జరపడానికి అంగీకరించింది. దానికి అనుగుణంగా మొదటి సమావేశం డిసెంబర్ మొదటి వారంలో ఢిల్లీలో జరుగుతుంది

"రాష్ట్రాలకు సెంట్రల్ పోలీసులను పంపవచ్చు"

కేంద్ర ప్రభుత్వానికి పూర్తి అధికారం కలదని అటార్నీ జనరల్ శ్రీ దఫ్తారీ అభిప్రాయం

న్యూఢిల్లి, అక్టోబరు 3—

రాష్ట్రాలలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల పరిరక్షణకు సెంట్రల్ రిజర్వు పోలీసులను పంపే హక్కు కేంద్ర ప్రభుత్వానికి వున్నదన్న అభిప్రాయాన్ని అటార్నీ జనరల్ శ్రీ సి కె దఫ్తారీ కేంద్ర ప్రభుత్వానికి వివరించినట్టు తెలుస్తున్నది.

సెంట్రల్ రిజర్వు పోలీసులను పంపే విషయమై రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రతించవలసిన అవసరంలేదని కూడా శ్రీ దఫ్తారీ స్పష్టం చేశారు.

రెండు అంశాలను గురించి అటార్నీ జనరల్ అభిప్రాయాన్ని గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం కోరింది. కేంద్ర ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు సెంట్రల్ పోలీసులను పంప వచ్చా అనేది మొదటి అంశం కాగా, సెంట్రల్ రిజర్వు పోలీసులు మామూలు పోలీసు విధులను నిర్వర్తించవచ్చా అనేది రెండవ అంశం.

మొదటి అంశంపై ఆ అటార్నీ జనరల్ ఇదివరకే తన అభిప్రాయాలను తెలియజేశారు. అయితే సెంట్రల్ రిజర్వు పోలీసులు మామూలు పోలీసు విధులను నిర్వర్తించవచ్చా అన్న అంశంపై అటార్నీ జనరల్ ఎట్టి అభిప్రాయాన్ని ఇంకా తెలియజేయలేదు. అటార్నీ జనరల్ ఆ విషయాన్ని ఇంకా పరిశీలిస్తున్నట్టు తెలుస్తున్నది.

సంచారక దుకాణాలు

ఏజెన్సీ ప్రాంతంలో ఏర్పాటు

భద్రాచలం, అక్టోబరు 4—ఏజన్సీ ప్రాంతాలలోని వెనుకబడిన తెగలవారికి సులభంగా నిత్యం, మైదాలు కొనుక్కునేందుకుగాను మొదటిసారిగా సంచారక దుకాణాలు ప్రారంభించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వపు ప్రత్యేక సహాయక కార్యదర్శి శ్రీ ఏ. అనిమా వలన తెలుస్తున్నది.

అడిమ జాతీయుల ప్రాంతాలకు ఆహార ధాన్యాల నిల్వల రాకవలన ఆహార పరిస్థితి కొంత తగ్గింది.

భద్రాచలం డివిజన్‌లో యాభై మూడు చొప్పదరల దుకాణాలు తెరువబడినాయి.

భద్రాచలం సమీపంలో నాటు బాంబు పేలి బాలికలకు గాయాలు

హైదరాబాద్, అక్టోబర్ 4—భద్రాచలంకు మూడు మైళ్ళదూరంలో వున్న పురుషోత్తమపట్నంలో ఒక నాటు బాంబు పేలిన సందర్భంగా ఇరువురు బాలికలు గాయపడినట్టు ఆలస్యంగా అందిన ఒక వార్త వల్ల తెలుస్తున్నది.

ఇంకా వివరాలు తెలియరాలేదు.

మధ్యప్రదేశ్ రాజకీయాలు

"విధాయక్‌దళ్ ప్రభుత్వం కొనసాగుతుంది"

ముఖ్యమంత్రి సింగ్‌తో తమ కెట్టి అభిప్రాయ భేదాలు లేవని రాజమాత స్పష్టీకరణ

మంత్రుల అవినీతి ఆరోపణల దర్యాప్తుపై శాశ్వత ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని జనసంఘం డిమాండు

బొంబాయి, అక్టోబర్ 3—

మధ్యప్రదేశ్ సంయుక్త విధాయక్‌దళ్ ప్రభుత్వంలో భాగస్వామ్యంకల పార్టీలలో విభేదాలు ఏర్పడినట్టు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను రాజమాత విజయరాజె సింధియా నేడు ఖండించారు

కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు పూర్తిగా నిరాధారమైనవని రాజమాత స్పష్టంచేశారు. మధ్యప్రదేశ్‌లోని ప్రస్తుత రాజకీయ పరిస్థితి గురించి అసత్య సమాచారాన్ని అవి ప్రచారం చేస్తున్నవని రాజమాత అన్నారు.

తనకు, దళ్‌లోని భాగస్వామ్య పార్టీలకు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ టి. ఎస్. సింగ్‌కు మధ్య ఎట్టి భేదాభిప్రాయాలు లేవని రాజమాత స్పష్టంచేశారు.

సంయుక్త విధాయక్‌దళ్ ప్రభుత్వం కొనసాగగలదని, మధ్యప్రదేశ్‌కు సుస్థిర పాలనను సమకూర్చి, ఆర్థికాభివృద్ధి సాధించగలదని రాజమాత ఉద్ఘాటించారు.

ముఖ్యమంత్రి పదవినుంచి వైదొలగాలన్న అభిలాషను శ్రీ టి. ఎస్. సింగ్ కొంత కాలం నుంచి వ్యక్తంచేస్తున్నారని, సంయుక్త విధాయక్‌దళ్‌గాని మధ్యప్రదేశ్ అసెంబ్లీలో దళ్ మద్దతుదార్లుగాని శ్రీ సింగ్‌ను పదవినుంచి వైదొలగాలని వత్తిడి చేయలేదని, వ్యక్తిగత కారణాలవల్ల మాత్రమే శ్రీ సింగ్ రాజీనామా చేయగోరుతున్నారని శ్రీమతి విజయరాజె సింధియా వివరించారు.

పార్టీలోనుంచి వైదొలగి దళ్‌లో చేరిన వారి విశ్వాసాన్నే కాకుండా దళ్ భాగస్వామ్యపు పార్టీల విశ్వాసాన్ని కూడా చూరగొన్న వ్యక్తిని ముఖ్యమంత్రి పదవిలో నియమించిన తరువాత మాత్రమే రాజీనామాచేయవలసిందిగా తాము సూచించినట్టు రాజమాత చెప్పారు.

శ్రీ సింగ్‌ను రాజీనామా చేయవలసిందిగా తాముగాని, దళ్‌లోని భాగస్వామ్యపు పార్టీలుగాని వత్తిడి చేయలేదని, శ్రీ సింగ్ ఎట్లు ఇప్పటికీ కూడా తమకు ఎరిపూర్ణ విశ్వాసం వున్నదని రాజమాత తెలిపారు.

ముఖ్యమంత్రిగా తమమద్దతనే సారంగర్ రాజా నరేశ్ చంద్రసింగ్‌ను నియమించవలసిందిగా శ్రీ సింగ్ సూచించారని ఆమె తెలియజేశారు

రాజా నరేశ్ చంద్రసింగ్ అభ్యర్థిత్వం తమకు, దళ్‌లోని భాగస్వామ్య పార్టీలకు అంగీకారమైనట్టు రాజమాత తెలిపారు.

కొంతమంది మంత్రులు, డిప్యూటీ మంత్రులు సామూహికంగా రాజీనామా చేసినట్టు వచ్చిన వార్తల విషయమై ప్రస్తావించి, రాజీనామాలని చెప్పబడే పీటివల్ ఎట్టి ప్రమాదం లేదని, ఎందుకంటే ముఖ్యమంత్రి పదవికి శ్రీ సింగ్ రాజీనామాచేస్తే, ఆయన మంత్రివర్గం కూడా వెంటనే రాజీనామా చేస్తుందని రాజమాత వివరించారు.

ప్రస్తుత మంత్రుల పైన, పాత మంత్రుల పైన, శాసనసభ్యులపైన గల అవినీతి ఆరోపణలను దర్యాప్తుచేయడానికి ఒక శాశ్వత ఉన్నతాధికారసంఘాన్ని త్వరితంగా ఏర్పాటుచేయాలని సంయుక్త విధాయక్‌దళ్‌లో భాగస్వామ్య పార్టీయైన జనసంఘం మధ్యప్రదేశ్ విభాగం కార్యవర్గం నేడు ప్రభుత్వాన్ని కోరింది.

మాజీ ఆర్థిక మంత్రి శ్రీ రాంహిత్ గుప్తా అధ్యక్షతన కార్యవర్గం రెండు రోజుల సమావేశం నేడిక్కడ ప్రారంభమైనది

స్వర్గీయ మార్టిన్ లూథర్ కింగ్ ప్రసంగాలు

గాంధిజీ శత జయంత్యుత్సవాల సందర్భంగా రేడియో ప్రసారం

న్యూఢిల్లి, అక్టోబర్ 3— ప్రస్తుతం ప్రపంచ సంఘటనల దృష్ట్యా అహింసా ధర్మం అవలంబించవలసిన ఆవశ్యకతను గురించి తొమ్మిదేళ్ళ క్రితమే స్వర్గీయ మార్టిన్ లూథర్ కింగ్ చేసిన ప్రసంగాలను గాంధిజీ శతజయంత్యుత్సవాల సందర్భంగా నేటి రాత్రి ఆలిండియా రేడియో ప్రసారం చేసింది

డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్ 1959 మార్చి 19 వ తేదీన న్యూఢిల్లిలో గాంధి స్మారక నిధివారి ఆధ్వర్యాన జరిగిన సభలో ప్రసంగిస్తూ అహింసా సూత్రం ప్రాముఖ్యాన్ని వివరించారు.

గాంధిజీ సిద్ధాంతాల ప్రభావం, కొందరు ప్రజలు విశ్వసించే దానికంటే బలవత్తరంగా వున్నదని నీగ్రో నాయకుడు శ్రీ లూథర్ కింగ్ తమ ప్రసంగంలో వివరించారు.

బెల్గాంలో శ్రీ చావన్ కారుపై రాళ్ళవర్షం

మహారాష్ట్ర అనుకూల ప్రదర్శకుల చర్య

బెల్గాం, అక్టోబర్ 3— మహారాష్ట్ర అనుకూల ప్రదర్శకులనే డిక్కడ కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చావన్ కారుపై రాళ్ళు విసరగా, శ్రీ చావన్ గాయపడకుండా తప్పించుకున్నారు

అయితే ఆదే కారులో వున్న డిప్యూటీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఏ.జె. వెలిష్‌కు స్వల్పంగా గాయాలు తగిలాయి.

ప్రదర్శకులను వెనకకు నెట్టడానికి ప్రయత్నించగా కొందరు పోలీసులకు కూడా గాయాలు తగిలాయి

శ్రీ చావన్ ప్రయాణిస్తున్న కారు అద్దాలను ప్రదర్శకులు పూర్తిగా తుత్తునియలు చేశారు.

వినాదాలు చేస్తున్న ప్రదర్శకులు సర్క్యూట్ హౌస్ వద్ద శ్రీ చావన్ కారును ఆపడానికి ప్రయత్నించగా ఈ సంఘటన జరిగింది

పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. శంకరానంద నివాసం నుంచి కారు తిరిగి వస్తున్నది.

ముజఫర్‌పూర్, అక్టోబరు 4— ముజఫర్‌పూర్ జిల్లా సీతామార్హీ సబ్ డివిజన్‌లో వున్న పుప్రీఖుర్దులో మొన్న జరిగిన అల్లర్ల సందర్భంలో గాయపడిన వ్యక్తి ఒకరు మొన్న ఆస్పత్రిలో మరణించడంతో, మృతుల సంఖ్య అయిదుకు పెరిగింది.

"కమిషనర్‌ను బదిలీ చేయాలి"

మంత్రి శ్రీ రామానాయుడుకు హైదరాబాద్ కార్పొరేటర్ల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ఎతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 4— హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు చెందిన ఎలుపుకు కాంగ్రెసు సభ్యులు మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఎన్. చెంచు రామానాయుడును కలుసుకొని, కమిషనర్ శ్రీ ఎన్ రాఘవను బదిలీ చేయవలసిందిగా కోరారు

కార్పొరేటర్లకు కమిషనర్ ఎప్పుడు సహకరించిన లేనివి వారు ఏర్పాటు చేశారు. ప్రజల సౌకర్య బాధకాలను తెలుసుకొనకుండానే ఆయన రూల్స్ ప్రకారం వ్యవహరిస్తారని వారు ఏర్పాటు చేశారు.

కమిషనర్‌పై అవిశ్వాస తీర్మానాన్ని కార్పొరేషన్ స్థాయి సంఘం తిరస్కరించిన విషయం పాఠకులకు విదితమే.

వృద్ధాప్యం నివారణకు బెనారస్ హిందూ యూనివర్శిటీ పరిశోధన

న్యూఢిల్లి, అక్టోబర్ 4— మానవాళికి అత్యంత

నరసరావుపేటకు మంచి నీటి సరఫరా పథకం

రెండవ దశకు మంత్రిచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నరసరావుపేట, అక్టోబరు 4— గుంటూరు జిల్లా నరసరావుపేట పట్టణానికి మంచినీటి సరఫరా పథకం రెండవ దశకు రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి శ్రీ నలమోతు చెంచురామానాయుడు మొన్న ప్రారంభోత్సవం చేశారు.

ఇక్కడికి అయిదు మైళ్ళదూరాన 45 ఎకరాల భూమిలో నిర్మించబడుతున్న రిజర్వాయరుకు, పైప్ లైన్‌కు మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

మంత్రి ఒంగోలు నుంచి ఇక్కడకు రాగానే రహదారి బంగాళావద్ద సర్వశ్రీ కె. వెంగళరెడ్డి టి. రామకోటయ్య, కె కాశీ రామారావు ఎం. ఆంజనేయులు, దాకరు ఎన్ వి. సుబ్బారావు, ఎం. మొహిద్దీన్ కొండయ్య తదితరు పెద్దలు, కాంగ్రెసు కార్యకర్తలు, మునిసిపల్ సెక్రటరి స్పెషల్ ఆఫీసరు శ్రీ ఇ రామచంద్రన్; పబ్లిక్ హెల్తు సూపరింటెండింగు ఇంజనీరు, శ్రీ కుంచట్ల వెంకటేశ్వరావు, ఎగ్జిక్యుటివ్ ఇంజనీరు శ్రీ ఎస్. పి. మాధుర్ స్వాగతమిచ్చారు.

సభకు శాసనమండలి సభ్యులు శ్రీ కాసు వెంగళరెడ్డి అధ్యక్షత వహించారు.

సెక్రటరీ, స్పెషల్ ఆఫీసరు శ్రీ ఇ. రామచంద్రన్ స్వాగతం ఎలుకుతూ నీటి సరఫరా పథకం గురించి వివరించి, చిర కాలంగా ఎట్టణం ఎదుర్కొంటున్న మంచి నీటి కొరత ఈ పథకం పూర్తి అయిన తరువాత తీరుతుందని. వచ్చే వేసవికి నీటి సరఫరా ప్రారంభించడానికి వీలుగా కృషి జరుగుతుందని పేర్కొన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కారణంగా నీటిబొరిలను తీర్చవచ్చునని, ప్రస్తుతం తలకు 15 గ్యాలనుల చొప్పున ఈ పథకాన్ని అమలుజరుగుతున్నారని కనీసం తలకు 25 గాలనుల నైనా ఇవ్వడానికి వీలుగా స్కీమును పునరాలోచించి త్వరితగతిన పెరుగుతున్న జనాభాను దృష్టిలో వుంచుకొని రిజర్వాయరు నిర్మాణం జరగవలెనని శ్రీ కాసు వెంగళరెడ్డి సూచించారు.

రు. 52 లక్షల వ్యయంతో కూడిన ఈ పథకంతోపాటు ఇక్కడకు 12 మైళ్ళ దూరంలో వున్న చిలకలూరిపేట నీటి సరఫరా స్కీమును దీనితో జతపరిస్తే తక్కువ వ్యయంతో రెండు పట్టణాలకు నీటిని అందించడానికి వీలు కలుగుతుందేమో ఎరిశీలించ వలెనని ఆయన కోరారు.

హ ఎరింపెండింగ్ ఇంజనీరు శ్రీ కుంచట్ల వెంకటేశ్వరరావు నీటి సరఫరా ఎథకం వివరాలను వదివారు.

చిలకలూరిపేట నరసరావుపేట నీటి సరఫరా స్కీములను జోడించి ఒకే రిజర్వాయరు ఏర్పరచి గొట్టాలద్వారా తక్కువ ఖర్చులో నీటి సరఫరాకు వీలవుతుందేమో ఎరిశీలించవలెనని డిసార్టుమెంటు వారిని కోరుతామని మంత్రి హామీ ఇచ్చారు.

రిజర్వాయరు నిర్మాణానికి కావలసిన భూమి 45 ఎకరాలను బచ్చికంగా ప్రభుత్వానికి ఇచ్చిన రైతులకు, ఈ కృషిలో తోడ్పడిన శ్రీ వెంగళరెడ్డికి, శ్రీ చెంచు రామానాయుడు అభినందనలు తెలియచేశారు.

పండిత వి. టి. వి. రామానుజస్వామి

శ్రీశైలంలో కాలధర్మం

శ్రీశైలం, అక్టోబరు 4— సుమారు 30 సంవత్సరాలుగా శ్రీశైలమహాక్షేత్రంలో అత్యంత సన్నిహితం కలిగి, శ్రీశైల క్షేత్రోద్ధరణ సంబంధంగా సత్ఫలితాలు ఎసమిది సంవత్సరాలు కృషిసల్పిన ప్రముఖులు, ఆయుర్వేద వైద్యులు శ్రీ వేదాల తిరుమల వెంకట రామానుజస్వామి 25 వ తేదీన ఇక్కడ తమ 68 వ ఏట కాలధర్మం చెందారు.

ఆయన అంత్యక్రియలను దేవస్థాన మర్యాదలతో జరిపించబడ్డాయి.

శ్రీ రెన్నేటి విశ్వనాథం సంతాపం

విజయవాడ, అక్టోబరు 4— ఆయుర్వేదాచార్య, శతావధాని పండిత వి టి వి రామానుజస్వామి మరణంవల్ల పార్లమెంటు సభ్యులు శ్రీ రెన్నేటి విశ్వనాథం ఈ కిందివిధంగా తమ సంతాపాన్ని తెలియచేశారు:

"ఆయుర్వేదాచార్య శ్రీ వి.టి వి.రామానుజస్వామి ఆకస్మిక మరణంవలన శుద్ధ ఆయుర్వేద రంగానికి తీరని లోటు ఏర్పడినది వారు హైదరాబాద్‌కాని ఆయుర్వేద కళామందిరానికి వ్యవస్థాపకులు గొప్ప సంస్కృత పండితులు, కవి. అందువలన ఆయుర్వేద శాస్త్రం, సాహిత్యం లోతుపాతులను వారు గ్రహించగలిగారు.

"అనేక ఆయుర్వేద యోగాలను ఆయన కనిపెట్టారు. అయితే కొందరు ఆయుర్వేద వైద్యులు ఈ యోగాలంటు సందేహాస్పదులు వున్నారు. వారి సందేహాలు తొలగిపోయే రోజులు రానున్నవని అశిస్తున్నారు.

"శ్రీరామానుజస్వామి తెలంగాణా ఉద్యమంలో ప్రముఖపాత్ర వహించారు."

డాకరు శతావధి సంతాపం

విజయవాడ, అక్టోబరు 4— ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి ఉపాధ్యక్షులు, సుప్రసిద్ధ వైద్యులు డాక్టరు ప్రకాశానంద్ర శతావధి ఈ కిందివిధంగా తమ సంతాపాన్ని వ్యక్తపరచారు;

"ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆయుర్వేద ఆర్థిక సహాయక సంస్థ చైర్మన్. ఇండియన్ మెడిసిన్ బోర్డు సభ్యులు - ఆయుర్వేదాచార్య శతావధాని, పండిత వేదాల తిరుమలవేంకటరామానుజస్వామి శ్రీశైల క్షేత్రంలో హఠాత్మరణం చెందారని విని ఆంధ్రాయుర్వేద లోకం మ్రాన్పడిపోయినది, శ్రీ స్వామి బహుముఖ ప్రజ్ఞావంతులు, ఆయనది మహోన్నతమైన వ్యక్తిత్వం ఆయుర్వేదమేతానం. తానే ఆయుర్వేదంగా నలుబడేటంతగా అహమికతతో ఆయుర్వేదాభ్యున్నతికై వాటు పడిన మహనీయులు

"ఆయ నెంతటి పండితుడో అంతటి విద్వచ్చికిత్సకుడు. మరియంతటి విమర్శకుడు వేదస్మృతి ఎరిషత్ పురాణాల నాకళ్యంగా తరచి చూచిన మనీషి సాహిత్యమున సముజ్జ్వల ప్రతిభా సంపన్నులు. ఆంధ్రాయుర్వేదపు వైద్య లోకమున ఇంతటి ప్రజ్ఞావిది ఇటీవల కాలమున మరొకరు లేరు. ఆయుర్వేదం ఆయుర్వేదంగానే అభివృద్ధి నందాలని, మిశ్రమం మంచిదికాదని చెప్పి అస్మదాదుల కాయన నేత. మార్గదర్శి ఆంధ్రప్రదేశ్‌లో ఆయుర్వేదోద్యమమునకు ఆయ నిచ్చిన చేయూత ఇంతని చెప్ప వలనుపడనిది."

వి. సి. సి. స్టోర్సుకు కొత్త అధికారి నియామకం

విజయవాడ, అక్టోబరు 4— స్థానిక కోఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సుకు ఎగ్జిక్యుటివ్ ఆఫీసరుగా అనంతపురానికి చెందిన కోఆపరేటివ్ సొసైటీస్ డిప్యూటీరిజిస్ట్రారు శ్రీ కె.వి. కృష్ణమూర్తిని నియమించారు. శ్రీ కృష్ణమూర్తి నేడిక్కడ చార్జి పుచ్చుకున్నారు.

శ్రీ కృష్ణమూర్తి పూనాలో ఇటీవల శిక్షణపొంది వచ్చారు.

వి. సి. సి. స్టోర్సు వస్తుత డి. ఆర్ శ్రీ ఆకెళ్ళ కామేశ్వరరావు కొంతకాలం పాటు వర్సస్ ఇన్ చార్జిగా వ్యవహరిస్తారని తెలుస్తున్నది.

అనంతపురంలో పద్మశ్రీ శివమూర్తిశాస్త్రికి సన్మానం

అనంతపురం అక్టోబర్ 4— బెంగుళూరుకు చెందిన పద్మశ్రీ శివమూర్తి శాస్త్రికి ఇటీవల అనంతపురం కన్నడ పథ అధ్యక్షులు శ్రీ జాగప్ప "శివభక్తరత్న" బిరుదునిచ్చి శాలువ, 116 లతో సత్కరించారు.

ఉత్సవానికి సాధన పత్రిక సంపాదకులు శ్రీ పవూర్ రామాచార్లు అధ్యక్షత వహించారు.

ఆంధ్రకన్నడ సంస్కృతుల బాంధవ్యం గురించి శ్రీ శాస్త్రి మాట్లాడుతూ ఉభయ సంస్కృతులకు ఇట్టి సంబంధం వెయ్యి సంవత్సరాల నుంచి వున్నదని అన్నారు.

లాల్‌బహదూర్‌శాస్త్రి గ్రంథాలయం

చినకాపవరంలో ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఆకివీడు, అక్టోబరు 4— ఇక్కడకు మూడుమైళ్ళ దూరానగల చినకాపవరంలో మాజీ ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి జ్ఞాపక చిహ్నంగా వంచాయతివారు ఏర్పరించిన గ్రంథాలయానికి ఆకివీడు సమితి అధ్యక్షులు శ్రీ పి. వి. ఎల్. అమ్మరాజు మొన్న ప్రారంభోత్సవం చేశారు.

సభకు శాసనసభ్యులు శ్రీ కర్రెడ్డి కుసుమేశ్వరరావు అధ్యక్షత వహించారు.

సమితి ఉపాధ్యక్షులు శ్రీ కె గొల్లరాజు బి. డి. ఒ, శ్రీ ఎం. డి. ఎ రాజు, విద్యాశాఖాధికారి శ్రీ విల్సింగ్‌సన్, శ్రీ ఇందుకూరి అయ్యంగారామరాజు మొదలయినవారు మాట్లాడారు.

సర్పంచ్ శ్రీ అరవ నరసింహమూర్తి తమ కృతజ్ఞతలను తెలిపారు. ఉప సర్పంచ్ శ్రీ ఇందుకూరి జానకిరామరాజు వందన సమర్పణం చేశారు.

పామర్రులో తోళ్ళ పరిశ్రమ కేంద్రం

పరశురామపీఠి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పామర్రు అక్టోబరు 4— కృష్ణాజిల్లా పామర్రులో తోళ్ళ పరిశ్రమ కేంద్రం మొన్న అగ్నిప్రమాదానికి గురయి పూర్తిగా దగ్ధమయిపోయినది.

రెండు గొర్రెలు, 20 కోళ్ళు కూడా కాలిపోయాయి.

రెగ్జిన్, పారిస్, క్రోమోర్, ఆయిల్ క్రోమ్, దర్యాలు మొదలయినవి సుమారు 20 వేల రూపాయల ఆస్తి నష్టం జరిగినది.

షేక్ అబ్దుల్‌పత్తే అనే చినవ్యాపారికు చెందిన ఈ కేంద్రం పామర్రులో ప్రధానమైనది. వీరి ఇతర సంస్థలకుచెందిన రికార్డు కూడా ఈ అగ్నిప్రమాదంలో బూడిదపాలయినదట

గుడివాడ ఫైర్ ఆఫీసరు శ్రీ మండవ గోపాలకృష్ణయ్య తన బృందంతో వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు.

కరెంటు ఎర్త్ అయి పందిరి దగ్ధం

అత్తిలిలో సంఘటన

అత్తిలి, అక్టోబరు 4— తణుకు తాలూకా అత్తిలిలో దేవీ నవరాత్రులు జరిపే పందిరిలో గతనెల25వతేదీ తెల్లవారుజామున రెండు గంటలకు కరెంటు వైర్లు ఎర్తు అవడం వలన, పందిరికి ఉన్న ఎలక్ట్రిక్ అలంకరణ, ఇతర అలంకరణలు, ప్రక్కనే ఉన్న కొత్తపల్లి శేషారావు కమిషన్ పాకలు, వాకలో ఉన్న బియ్యం, నిమెంటు బస్తాలు, వ్యాపారం రికార్డులు, నగదు మొత్తం దగ్ధమయిపోయాయి.

ఎందిరిలో కరంటు ఉండడం వలన ప్రజలు భయపడి మంటలను అదుపులోకి తేలేక పోయారు.

నష్టం సుమారు 15 వేల రూపాయల వరకు వుంటుందని అంచనా వేశారు.

శ్రీ కాసు వెంగళరెడ్డి

తాలూకా భూమి తనఖా బ్యాంకి అధ్యక్షులుగా తిరిగి ఎన్నిక

నరసరావుపేట, అక్టోబరు 4— నరసరావుపేట తాలూకా భూమి తనఖా బ్యాంకి డైరెక్టర బోర్డు గత నెల 29 వ తేదీన శ్రీ కె కాశీరామారావు అధ్యక్షతన సమావేశమై శాసన మండలి సభ్యులు శ్రీ కాసు వెంగళరెడ్డిని అధ్యక్షులుగా శ్రీదండా అప్పయ్యను ఉపాధ్యక్షులుగా శ్రీ కె. కాశీ రామారావును కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

సర్వసభ్య సమావేశంలో శ్రీ వెంగళరెడ్డి ప్రసంగిస్తూ, తిరిగి తనను, తన అనుచరులను బ్యాంకి కార్యవర్గంగా ఎన్నుకొన్నందుకు కృతజ్ఞతలను తెలియజేశారు.

ఈ సందర్భంగా శ్రీ వెంగళరెడ్డి అధ్యాన్న బ్యాంకి సాధించిన అభివృద్ధిని ప్రశంసిస్తూ రాజకీయ, గ్రూపు వివక్షతను పాటించకుండా బ్యాంకి వ్యవహారాలను నడుపుతూ అన్ని వర్గాల రైతుల అభిమానమును శ్రీ వెంగళరెడ్డి చూరగొన్నారని, అందుకు విదర్శనంగా వారు, వారు నియమించిన అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నికవడానికి తోడ్పడిన పెద్దలకు, ఇతర ప్రతిపక్ష పార్టీలకు అభివందనలు తెలియజేస్తూ పలువురు ప్రసంగించారు.

క్షేత మక్కలలో మశూచి వ్యాప్తి

పదిమంది మృతి

నరసరావుపేట, అక్టోబరు 4— ఇక్కడకు నాలుగుమైళ్ళదూరానవున్న ములకలూరు శివారు కేతమక్కల అగ్రహారంలో గత నెల రోజులుగా మశూచి వ్యాధి ప్రబలంగా వున్నట్లు తెలియవచ్చినది.

ఆరోగ్య శాఖాధికారులు పొరుగుకు టీకాలను వేసినా వ్యాధి నిరోధం జరుగలేదు. ఇప్పటికి పిల్లలు, పెద్దలు పదిమంది మరణించారు. వ్యాధి అన్ని వీధులలో నున్నట్లు వ్యాపించినది గ్రామంలో భీతావహం ఏర్పడినది.

'నెఫ్కా' నాటకోత్సవాలు

—పోటీల ఫలితాల వివరాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, అక్టోబరు 4— నెల్లూరు పిరం క్రిటిక్స్ అకాడమీ ఆధ్వర్యాన ఇటీవల జరుగుతూ వచ్చిన "నెఫ్కా" నాటక కళాపరిషత్తు ఉత్సవాలు విజయవంతంగా జరిగాయి.

రాష్ట్ర జనసంబంధశాఖ మంత్రి కొండా లక్ష్మణ్‌బాపూజీ "నెఫ్కా" చిహ్నాన్ని ఆవిష్కరించి ఎరిషత్తు పోటీలకు ప్రారంభోత్సవం చేశారు. జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. శ్రీ జి.సి.కొండయ్య సూచనీర్‌ను ఆవిష్కరించారు. సభలో ప్రముఖులు పాల్గొనుడు శ్రీ భూపాళ, శ్రీ జి. సి. కొండయ్య, శ్రీమతి రేవాల దమయంతీదేవి నాటక కళగురించి ప్రసంగించారు.

"నెఫ్కా" నాటక కళాపరిషత్తు కార్యదర్శి శ్రీ ఎం, సలీమ్‌బేగ్ వివేదికను సమర్పిస్తూ, సంగీత, నాటక అకాడమీ నుంచి సహాయాన్ని అర్థించారు.

బహుమతి ప్రదానోత్సవం సభకు శాసన సభ్యులు శ్రీఅన్నదాతమాధవరావు అధ్యక్షత వహించారు. మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ ఆనం వెంకటరెడ్డి విజేతలకు బహుమతులను అందజేశారు. శ్రీ ఎం. విశ్వనాథ రెడ్డి, శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి ప్రసంగించారు.

ఫలితాలు : నాటకాలు

ఉత్తమ ప్రదర్శన: రసాలయ-రేవల్లె వారి "మాతృశ్రీ", ద్వితీయం: సర్వోదయ నాటక సమితి. ప్రొద్దుటూరివారి "నిజం". నటుడు; డి. బి. కె. రైల్వే ఎంప్లాయీస్ ఫైన్‌ఆర్ట్సు అసోసియేషన్-వాకాడువారి "అరబీ" లో భూపతి పాత్రధారి శ్రీ జి.ఎన్.మూర్తి ద్వితీయ నటుడు. "నిజం"లో సార్వభౌమరావు పాత్రధారి శ్రీ అమరప్రసాద్. నటి: శ్రీ సింహపురి లలితకళా సమితి నెలూరువారి "కమల"లో కమలపాత్రధారిణి కుమారిగూడూరుసావిత్రి. ద్వితీయనటి. "మాతృశ్రీ"లో కాంతాబాయి పాత్రధారిణి శ్రీమతి టి. సీతాలత. హాస్యనటుడు: "మాతృశ్రీ"లో గేయశ్రీ పాత్రధారి శ్రీ పూసల, దర్శకుడు: "మాతృశ్రీ" దర్శకుడు శ్రీ దామోదర్.

మెరిట్ బహుమతులు

"జడివాన" (నెల్లూరు)లో శ్రీకంఠం పాత్రధారి శ్రీ ఎకాపీరాయలు. "దైవశాసనం" (భీమవీటి)లో కనకమ్మ పాత్రధారిణి శ్రీమతి వై. కాంతాదేవి. "అరబీ" (విశాఖ)లో విశ్వపతి పాత్రధారి శ్రీ కృష్ణ చైతన్య, "కమలాలయం" (దావల్లు)లో కమల పాత్రధారిణి శ్రీమతి సభరంజని.

ప్రత్యేక బహుమతి

"నిజం"లో సుశీల పాత్రధారిణి కుమారి లక్ష్మీదేవి.

యోగ్యతా పత్రాలు

"మాతృశ్రీ"లో సుమలత పాత్రధారిణి కుమారి సునంద. "మాతృశ్రీ" నాటక రచయిత శ్రీ పూసల. "ఎస్ జి ఓ." (కడప)లో ఎస్, జి. ఓ. పాత్రధారి శ్రీ పి. నాగయ్య.

నాటికలు

ఉత్తమ ప్రదర్శన: ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ "భాజీపేటవారిపుణ్యస్థలి" ద్వితీయం: నటరాజ నాటక కళావికాసిన్ - విశాఖపట్నం వారి "మిస్టర్ వైఠాగ్", నటుడు; "పుణ్యస్థలి" లో ప్రొఫెసర్ పాత్రధారి శ్రీ పి.శ్రీరాములు, ద్వితీయనటుడు. శ్రీ శ్రీనివాసాఆర్ట్సు థియేటర్-నెల్లూరువారి "కళాకార్"లో మధు పాత్రధారి శ్రీ డి.వి.నాయుడు, నటి: "పుణ్యస్థలి"లో పిచ్చితులక్కమ్మ పాత్రధారిణి కుమారి వై. పద్మలత,ద్వితీయ నటి.కళాప్రియ-ప్రొద్దుటూరువారి "కోమణి"లో సుభద్రగా పి. నవీనలక్ష్మి. హాస్యనటుడు టికెట్ చెకింగ్ స్టాఫ్,డ్రిమెటిక్ అసోసియేషన్ - విజయవాడ వారి "పెండింగ్ ఫైల్"లో ఆఫీసర్ పాత్రధారి శ్రీ కె సుబ్బారావు, దర్శకుడు: "పుణ్యస్థలి" దర్శకుడు శ్రీ పి. శ్రీరాములు.

మెరిట్ బహుమతులు

"కళాకార్"లో ప్రధాన పాత్రధారి శ్రీ ఎం. రమ, "కోమణి"లో పరశురాం పాత్రధారి శ్రీ ఆర్. శ్రీనివాస్, "మిస్టర్ వైఠాగ్"లో మిస్టర్ వైఠాగ్ పాత్రధారి శ్రీ ఎం. ఎ. ఆచార్య, "అతిథి" (గుంటూరు)లో మంగవతి పాత్రధారి శ్రీ ఎం. వి. ఎల్. నరసింహారావు

ప్రత్యేక బహుమతి

"పుణ్యస్థలి"లో పూజారి పాత్రధారి శ్రీ వి. సుబ్బరాజు.

యోగ్యతా పత్రాలు

"అతిథి"లో సుబ్బరాజు పాత్రధారి శ్రీ జి ఎస్. ఆర్. కె. శాస్త్రి "మిస్టర్ వైఠాగ్" రచయిత శ్రీ తిత్తి జనార్దనరావు. "అతిథి" (హైదరాబాద్)లో శ్రీనివాసరావు పాత్రధారి శ్రీ బి. జనార్దనరావు.

ఏకపాత్రాభినయాలు

పొరాణికాలు. ప్రథమ బహుమతి శ్రీ జి అంజనేయులు, గుంటూరు— "కర్ణుడు" ద్వితీయ బహుమతి మాస్టర్ వేణుగోపాల్, కోట— "తారకాసురుడు"

బహు పాత్రాభినయాలు

సాంఘికాలు ప్రథమ బహుమతి శ్రీ కె. వి. రెడ్డి, తిరుపతి."ఎగ", ద్వితీయ బహుమతి. శ్రీ దుత్తా బాబూరావు, హైదరాబాద్- "మీటింగ్".

ఈ పోటీలో న్యాయ నిర్ణేతలుగా నాటకాలు, నాటికలకు శ్రీ కృష్ణ మోహన్, శ్రీ వ్యాసబంద్ (మద్రాసు), ఏకపాత్రాభినయాలకు శ్రీ గాడేపల్లి రామయ్య(నెల్లూరు) బహు పాత్రాభినయాలకు శ్రీ గిద్దలూరు గోపాలరావు (నెల్లూరు) వ్యవహరించారు.

"ప్రభుత్వంతో సహకరించండి"

అమలాపురంలో కిరాణా వర్తకులకు మంత్రి బి. ఎస్. మూర్తి ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అమలాపురం, అక్టోబరు 4— బంధర్కాహారం ప్రజలకు అందించే విషయంలో ప్రభుత్వంతో పూర్తిగా సహకరించాలని కేంద్ర విద్యుత్ మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి తూర్పు గోదావరి జిల్లా కిరాణా వర్తకుల సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు. సభకు శ్రీ నడింపల్లి రామభద్రరాజు అధ్యక్షత వహించారు.

శ్రీ తక్కారెడ్డి మల్లవరాజు మంత్రికి స్వాగతం చెప్పారు శ్రీ గొట్టి సూర్యనారాయణ స్వాగత ఎత్రాన్ని చదివారు.

కల్తీచేయడాన్ని నిషేధించేందుకు ప్రస్తుతంవున్న చట్టంవల్ల వర్తకులకు ఎదురవుతున్న ఇబ్బందులను వివరిస్తూ, దాన్ని సవరించాలని కోరుతూ శ్రీయుతులు మద్దారి సిద్ధయ్య, జి. శేషారావు, నాగరాజు, రామభద్రరాజు ప్రభృతులు ప్రసంగించారు.

వర్తకులు తమ ఇబ్బందులను తమ ప్రతినిధుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చినపక్షంలో అవసరమైన ఏర్పాటు గైకొనడం జరుగుతుందని మంత్రి శ్రీ బి ఎస్. మూర్తి వివరించారు.

శ్రీ కుంచట్ల వెంకట్రావు వందన సమర్పణ కావించారు.

ఆచార్య రంగా సేవాదళం

పెదమద్దాలిలో స్థాపన

పెదమద్దాలి, అక్టోబరు 4— ఇటీవల కృష్ణాజిల్లా పెదమద్దాలి రంగా కిసాన్ హోమ్‌లో కృష్ణా జిల్లా స్వతంత్ర యూత్ ఫోరం ప్రధాన కార్యదర్శి ఈడ్పుగంటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆచార్య రంగా సేవాదళాన్ని స్థాపించారు.

కన్వీనరుగా శ్రీ ఈడ్పుగంటి నాగేశ్వరరావు వ్యవహరిస్తారు.

వక్తలు : శ్రీయుతులు రావూరి వెంకటసుబ్రహ్మణ్యేశ్వరప్రసాదరావు బోయపాటి మోహన్‌దాస్, కందర్ల సుబ్రహ్మణ్యేశ్వరరావు మిక్కిలినేని అర్జునరావు, కొల్లి నందగోపాల్.

ఉయ్యూరులో ఇంపీరియల్ టొబాకో కంపెనీవారు

జైకిసాన్ స్టాలుకు ప్రారంభోత్సవం

ఉయ్యూరు, అక్టోబరు 4— ఇంపీరియల్ టొబాకో కంపెనీవారు దేశంలో ప్రథమంగా ఏర్పాటు చేసిన జైకిసాన్ స్టాలుకు రాజ్యసభ సభ్యులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు మొన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

రైతులకు ఎరువులు, వ్యవసాయ సమస్యలు మొదలైనవాటిపై అవసరమైన సాహిత్యాన్ని, సమాచారాన్ని ఈ స్టాలు అందిస్తారు.

ఈ సందర్భంలో శ్రీ నార్ల వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ, శ్రీ లాల్‌బహదూర్ జన్మదినోత్సవనాడు అయనకు ప్రియమైన "జైజవాన్ - జైకిసాన్" నినాదాన్ని ఆచరణలో పెడే కృషిలో భాగంగా జైకిసాన్ స్టాలును నెలకొల్పిన ఇంపీరియల్ టొబాకో కంపెనీవారిని అభినందించారు. ఇలాంటి స్టాల్సు దేశంలో మరెన్నిటినో నెలకొల్పడం అవసరమని, ఇది అధికోత్పత్తి కృషికి దోహదం చేయగలదని పేర్కొన్నారు.

శ్రీ తుర్లపాటి కుటుంబరావు ప్రసంగించిన తరువాత, డేడ్ నాయకులు శ్రీ చొప్పరపు సుబ్బారావు మాట్లాడుతూ జైజవాన్, జైకిసాన్‌స్టాల్సుతోపాటు జైమజ్దూర్ స్టాల్సు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు.

స్థానిక రైతు, కార్మిక ప్రతినిధులు పెద్దుమందిరోపాటు ఈ ఉత్సవంలో ఇ. బి. డి, ప్యారీ తరపున శ్రీ వాసుదేవ మీనన్ కూడా పాల్గొన్నారు. ఇంపీరియల్ టొబాకో కంపెనీ రీజనల్ మేనేజరు శ్రీ ఎం. చిత్తరంజన్ వందన సమర్పణం చేశారు.

కుటుంబనియంత్రణ ఆవశ్యకత

జగ్గన్నపేట సభలో కేంద్ర మంత్రి శ్రీ బి.ఎస్. మూర్తి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజోలు, అక్టోబరు 4— "పరిమితమైన వనరులు. అర్థికాభివృద్ధి ఎనతులు మాత్రమే కలిగిన భారతదేశంలో ప్రస్తుత రేటున జననాల సంఖ్యను ఇంకా అభివృద్ధి చేసుకొంటూపోతే, మనం ఏ స్థితులలో జీవించగలమో ఊహించుకోవలసిందే పరిమితమైన జీవనాధారాలు కలిగివున్న మనం మన కుటుంబాలను పరిమితం చేసికోవడం అత్యవసరం. అందుకు తీవ్రమైన కృషి చేసి గమ్యం చేరాలి" అని కేంద్ర ఆరోగ్య కుటుంబనియంత్రణ శాఖ ఉపమంత్రి శ్రీ బి ఎస్. మూర్తి మొన్న పాతగన్నవరం పంచాయతీ సమితికి చెందిన జగ్గన్నపేట "నివిమాహాలు"లో కుటుంబనియంత్రణ వక్షోత్సవాలను" ప్రారంభిస్తూ అభిప్రాయపడినారు.

శ్రీ బోళ్ళ వెంకటసత్యనారాయణమూర్తి సభకు అధ్యక్షత వహించారు.

జిల్లా ప్లానింగ్ ఆఫీసరు శ్రీ జి. సుబ్బారావు, బి. డి. ఓ. శ్రీ కె. బలరాముడు, మెడికల్ ఆఫీసరు శ్రీ బి. రామస్వామి, నగరం సర్పంచ్ శ్రీ గణపతిరావు ప్రభృతులు మాట్లాడారు.

తిరుమలాపురంలో కుటుంబ నియంత్రణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నిజామాబాద్, అక్టోబరు 4— జిల్లాకలెక్టరు శ్రీ బి ఎస్. నిహాల్ ఇటీవలబన్సవాడ తాలూకా తిరుమలపురం కుటుంబ నియంత్రణ శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు

మాజీ శాసనసభ్యులు శ్రీ బి. శ్రీనివాస రెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

బన్సీవాడ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ నార్ల లింగయ్య స్వాగతం పలికారు, కుటుంబ నియంత్రణ జిల్లా శాఖాధికారి శ్రీమతి సరోజినిదేవి కార్యక్రమ వివరాలను చెప్పారు.

మొదటి రోజు 115 మందికి ఆపరేషనులు చేశారు.

గ్రామసీమలలో

నిజామాబాద్, అక్టోబరు 4— నిజామాబాద్ పంచాయతీ సమితి ఆధ్వర్యాన "కుటుంబ నియంత్రణ పక్షం" జరుపుకున్నారు. నవిపేట, దరవల్లి ప్రసూతి హెల్త్ సెంటర్స్ డాక్టర్లు అధిక సంఖ్యలో ఆపరేషన్లు చేశారు.

దోమకొండ పంచాయతీ సమితి ఆధ్వర్యాన భిక్కనూరులో కుటుంబ నియంత్రణ శిబిరాన్ని నిర్వహించారు.

కామారెడ్డి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ డి.వి. అప్పారావు దీనికి ప్రారంభోత్సవం చేశారు.

రాజోలు : తాలూకా బర్మా కాండీకులు కార్యవర్గ సమావేశంలో శ్రీ బి ఎస్. మూర్తి పాల్గొని, కాండీకులకు పునరావాస సౌకర్యాలను కలుగజేసుటంలోకాని వారిలోవున్న ఆందోళన పారద్రోలడంలోకాని ప్రభుత్వం ప్రజలు ఉపేక్షచేయరాదన్నారు. శ్రీ పెద్దెట్టి రెడ్డి ప్రభృతులు మంత్రికి వివరాలను తెలిపారు.

జనవాక్యం

విజయవాడలో ఇండ్లకు పాల సరఫరా సౌకర్యాలు

ప్రభుత్వ పాలప్రాజెక్టువారు పట్టణంలో పలుచోట్ల మిల్క్ బూత్‌లను ఏర్పరచి పాలను సరఫరా చేస్తున్నారు. చాలా ఆసౌకర్యాలు కలుగుతున్నాయి.

విజయవాడ రేటుపేయర్ల సంఘంవారు పాలు ఇంటింటికి సీలువేసిన సీసాలలో సప్లయి చేయవలసిన కోరుతున్నారు. సీసాలు సీల్ వేయడానికి మిషను, ఇండ్లకు సప్లయి చేయడానికి వ్యయంతో కూడిన విషయాలని వెంటనే అమలు జరుపడం సాధ్యం కాదని పాల సప్లయి ఉద్యోగులు చెప్పారు.

ప్రత్యామ్నాయంగా పాలను సీలువేసిన టిన్ క్యాన్సులో 10, 15, 20, 25 లీటర్ల పాలుఎట్టే గ్యాలన్ సైజు టిన్ క్యాన్‌లో పైమూతకు సీలువేసి కింద పైపు వుంచి పాలను కొంత దళ్వాలతో సప్లయిచేసేపద్ధతి ప్రయోగపేట వ్యక్తులకు లైసెన్సులు ఇచ్చి ప్రతి నిత్యం వారు సొంతంగా తయారు చేయించిన టిన్ క్యాన్స్‌లో ప్రభుత్వంవారి మిల్క్ బూత్‌లకు తెచ్చి సప్లయిచేస్తే, ఆ వ్యక్తులు వారి సొంత సైకిళ్ళు లేక స్కైస్క్రిల్స్‌మీద ఇంటింటికి తీసుకొని వెళ్ళి పాలను సరఫరా చేయవచ్చు.

ఇందుకు లీటరుకు రెండుపైసలు అధికమైన వర్తాలేదు. ఈ పద్ధతివల్ల ప్రభుత్వం వారికి వ్యయంకాని, పాలు కల్తీచేయడానికిగాని, ప్రజలకు ఎండనక వాననక, గంటల తరబడి కాచుకొని వుండే ప్రయాసకాని వుండదు. కొంతమందికి వృత్తి కలిగించిన వారవుతారు.

ఈ సప్లయి విధానం కొన్ని పెద్దపట్టణాలలో దిగ్విజయంగా జరుగుతున్నది ఈ సరఫరా పద్ధతిని పట్టణానికి వెంటనే అమలు జరపవలసినదిగా కోరుతున్నాను.

గుడివాడ పేర్రాజు,
అధ్యక్షుడు. రేట్ పేయర్ల సంఘం,
విజయవాడ.

పర్కెర వాదరందార్ల ఇబ్బందులు

ప్రస్తుతం పంచదారకు వున్న పాక్షిక కంట్రోల్ విధానంవలన సామాన్య ప్రజలు చాల ఇబ్బంది పడవలసి వస్తున్నది. ఇప్పటివరకు ఇచ్చే కోటా తగ్గిస్తూవడంవల్ల వాడకందార్లు అవసరాలకు సరిపోవడం లేదు. స్వేచ్ఛ విడిచి కొనవలసినంటే మధ్య తరగతి ప్రజలు చాల హెచ్చు రేట్

మధ్యంతరం ఎన్నికలలో స్వతంత్ర పార్టీ విధానం

పశ్చిమ బెంగాల్, బీహార్, పంజాబ్ లలో ఒంటరిగా పోటీ చేయబోతున్నదట

భువనేశ్వర్, అక్టోబర్ 4—

పశ్చిమ బెంగాల్, బీహార్, పంజాబ్‌లలో జరగబోయే మధ్యంతరం ఎన్నికలలో స్వతంత్ర పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుంది.

ఉత్తరప్రదేశ్‌లో భారతీయ క్రాంతి దళ్‌తో సమగ్రమైన ఎన్నికల ఏర్పాటు చేసుకోవాలని స్వతంత్రపార్టీ ఆశిస్తోంది. జన సంఘంతో స్థానిక సర్దుబాట్లు చేసుకోవాలని కూడా ఆశతో ఉంది.

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. దండేకర్ ఈ వివరాలన్ని నిన్న రాత్రి ఇక్కడ ప్రకటించారు. పార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డు సమావేశానంతరం ఎత్రికా విలేకరులకు సమావేశ నిర్ణయాలను వివరిస్తూ ఈ వివరం చెప్పారు.

మధ్యంతరం ఎన్నికలలో పార్టీ అనుసరించవలసిన ఎన్నికల వ్యూహాన్ని గురించి బోర్డు ప్రధానంగా చర్చించిందని, అయితే, నిర్ణయమేదీ చేయలేదని ఆయన చెప్పారు.

నిన్న జరిగిన పార్లమెంటరీ బోర్డు సమావేశంలో శ్రీ ఎస్. జి. రంగా, శ్రీ ఎన్. దండేకర్, శ్రీ డి. ఎన్. పటోడియా, శ్రీ సుందరమణి పటేల్‌లతో కూడిన ఒక ఉపసంఘాన్ని ఏర్పాటుచేసింది. ఈ కమిటీ ఆక్టోబరు వద్దెనిమిదవ తేదీన కలకత్తా వెళ్ళి, అక్కడ రాష్ట్ర పార్టీ నాయకులతో, పార్టీ పోటీ చేయవలసిన నియోజకవర్గాలను గురించి, అభ్యర్థులను గురించి చర్చలు జరుపుతుందని శ్రీ దండేకర్ తెలియజేశారు. పశ్చిమ బెంగాల్ మధ్యంతర ఎన్నికలలో ఏప్రిలుగు నుంచి ఇరవై వరకు శాసన సభ నియోజకవర్గాలలో తమ పార్టీ పోటీ చేయవచ్చునని ఆయన చెప్పారు.

కలకత్తాలో శాసనసభ నియోజకవర్గాలలో ఒక్కదానిలో కూడా పోటీచేయడం జరగకపోవచ్చునని కూడా ఆయనఅన్నారు.

బీహార్, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లలో ఎన్ని స్థానాలలో పోటీచేసేది లేక నిలబెట్టే అభ్యర్థుల గురించి నిర్ణయమేదీ చేయలేదని ఆయన మరికొన్ని ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

ఆ సమావేశంలో పార్లమెంట్‌లో శ్రీ నాథ్‌పాయ్ ప్రవేశపెట్టిన నిల్లువల్ల పార్టీ విధానం గురించి చర్చించినట్లు శ్రీ దండేకర్ తెలియజేశారు.

విశాఖపట్నంలో కేంద్ర మంత్రి కరణ్‌సింగ్‌కు పురపాలక సంఘంవారు పౌరసన్మానం చేశారు ప్రసంగిస్తున్న శ్రీ ఆళ్వార్‌దాసును, శ్రీ కరన్‌సింగ్ కుడిప్రక్క మునిసిపల్ చెయిర్మన్ శ్రీ గుడివాడ వెంకటరమణను చిత్రంలో చూడవచ్చు

తూర్పు యూరప్ రాజ్యాలతో ఇండియా వర్తక సంబంధాలు

చర్చలనిమిత్తం శ్రీ ఖురేషి నాయకత్వాన ఉన్నతాధికార ప్రతినిధివర్గం పయనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 4—

నాలుగు తూర్పు యూరపియన్ రాజ్యాలయిన బల్గేరియా, రుమేనియా, హంగరీ, పోలెండ్‌లకో ఇండియా వాణిజ్య సంబంధాల మార్పులకు సంబంధించిన సమస్యలపై ఆయా దేశాల ఆర్థిక శాఖల నాయకులతో ఇండియా నుంచి వెడుతున్న ఉన్నతాధికార ప్రతినిధివర్గం చర్చలు జరుపుతుంది.

ఈ ప్రతినిధివర్గానికి డిప్యూటి కామర్స్ మంత్రి శ్రీ మహమ్మద్ షఫీఖురేషి నాయకత్వం వహిస్తారు. కామర్స్ మంత్రిత్వ శాఖలో తూర్పు యూరపియన్ డివిజన్ డైరెక్టర్ శ్రీ ఎన్. పి. జైన్, ఆర్థికశాఖకు చెందిన శ్రీ పి. ఎన్. సుబ్రహ్మణ్యం ప్రతినిధివర్గంలోని ఇతర సభ్యులు.

ఈ ప్రతినిధివర్గం అక్టోబరు 10 వ తేదీన ఇక్కడ నుంచి బయలుదేరుతుంది. ఒక్కొక దేశంలో వారంరోజులపాటు వుంటుంది.

రాజస్థాన్ సర్కిల్‌లోని కొంతమంది ఉద్యోగులను తొలగించడం మూలంగా ఏర్పడిన భాళీలో ఏడు వందల మందికి పైగా కొత్తవారిని నియమించినట్టు జైపూర్‌లో తంతి తపాలాశాఖ విడుదల చేసిన పత్రికా ప్రకటనను బట్టి తెలుస్తున్నది.

మద్రాసు కార్పొరేషన్ ఎన్నికలు

96 స్థానాలకు డి. ఎం. కె. పోటీ

మద్రాసు, అక్టోబర్ 4— మద్రాసు సిటీ కార్పొరేషన్ కౌన్సిల్‌లోని 120 స్థానాలలో డి. ఎం. కె. 96 స్థానాలకు పోటీ చేస్తుంది. మిగిలిన 24 స్థానాలలో డి. ఎం. కె. తో ఎన్నికల ఒప్పందంగల పార్టీలు పోటీ చేస్తాయి. ఈ మేరకు నేడిక్కడి ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పందం ప్రకారం స్వతంత్ర, ముస్లింలీగ్‌లు ఏడుగురు అభ్యర్థుల చొప్పున, మిగతా పార్టీలు ఇద్దరేసి అభ్యర్థుల చొప్పున పోటీ చేస్తారు.

సి. రాజగోపాలాచారి కుమారుడు శ్రీ సి. ఆర్. నరసింహన్ స్వతంత్ర పార్టి టిక్కెట్టుపై కౌన్సిల్‌కు పోటీ చేస్తున్నారు.

భర్తమీద కోపంతో ఆహారంలో విషం కలిపిన భార్య

పాలఘాట్, అక్టోబర్ 4— తన భర్తకు మరొక యువతితో అక్రమ సంబంధమున్నదని ఒక స్త్రీకి కలిగిన అనుమానం ఆమెతోపాటు ఆమె కుటుంబంలోని నలుగురు సభ్యుల దుర్మరణానికి దారితీసింది.

ఈ దుర్ఘటన మొన్న కాలికట్ జిల్లాలోని ఎర్నాడిలో జరిగింది.

భర్తమీద కోపంతో ఆమె కుటుంబం కోసం వండిన ఆహారంలో విషం కలిపినట్టు తెలుస్తున్నది.

ఫలితంగా భోజనం చేసిన వెంటనే ఆమె, ఆమె భర్త, నలుగురు పిల్లలు అస్వస్థులయ్యారు. వారిలో ఇద్దరిని ఆసుపత్రికి తీసుకొని వెడుతుండగా మార్గమధ్యలో మరణించగా తక్కిన ఇద్దరు ఆసుపత్రిలో చేర్చిన కొద్దిసేపటికి మరణించారు.

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, అక్టోబరు 4—

వెండి 1 కిలోగ్రాము	565.00
10 గ్రాములు	5.70
కొబ్బరికాయలు (1000)	
విజయవాడలో	390.00
పాలకొల్లులో	380.00
అమలాపురంలో	370.00
ధాన్యం (కొత్తవి)	
అక్కుళ్లు	52.00
నెంబర్లు	—
బియ్యం (కొత్తవి)	
అక్కుళ్లు	107.00
నెంబర్లు	120.00
అపరాలు	
కందులు	115.00
మినుములు	120.00
పెసలు	107.50
శనగలు	100.00
వేరుశనగ నూనె	369.50
మద్రాసు	
మద్రాసు, అక్టోబరు 4— (ఓపెనింగ్)	
వేరుశనగపప్పు	143.00
వేరుశనగ నూనె	330.00
వేరుశనగ పిండి	40.00
ఆముదం నూనె	290.00

హిమాలయాలలోని మరొక కొత్త శిఖరం అధిరోహణ

లక్నో, అక్టోబర్ 4— పది మంది సభ్యులు కల పర్వత శిఖరారోహణబృందం గత సెప్టెంబర్ 19 వ తేదీన 21,910 అడుగుల ఎత్తుగల శిఖరాన్ని అధిరోహించినట్టు నిన్న ఇక్కడి ఆలస్యంగా అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది. సముద్రమట్టం నుంచి ఉత్తరంగా ఈ శిఖరం వున్నది. శిఖరానికి ఇంతకు ముందు ఎవరూ నామకరణం చేయలేదు.

ఎవరెస్టు శిఖరం ఎక్కడం అందనా వేసిన శ్రీ రాధానాథ్ ఎర్వత్ పేర ఈ శిఖరానికి ఇప్పుడు నామకరణం చేశారు.

ఈ శిఖరాన్ని అధిరోహించిన బృందానికి కలకత్తా నివాసి శ్రీ అమూల్యాసేన్ నాయకత్వం వహించారు.

వైద్య, ఆరోగ్యశాఖల డిప్యూటీ డైరెక్టర్

హైదరాబాద్, అక్టోబర్ 4— రేడియమ్ ఇన్‌స్టిట్యూట్, కాన్సర్ అనుమతి సూచించిన డెంటల్ డాక్టర్ హెచ్. సయ్యద్ అలీ ప్రమోషన్ పొంది, వైద్య, ఆరోగ్య శాఖల డిప్యూటీ డైరెక్టర్‌గా డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు స్థానంలో నియమితులయ్యారు.

డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు ఇటీవలే పదవీ విరమణ చేశారు.

తిరువేంగడం మేయర్‌పై దౌర్జన్యం

తిరువేంగడం, అక్టోబరు 4— గాంధీ జయంతి సందర్భంగా సిటీ కార్పొరేషన్ ఏర్పాటుచేసిన ఉత్సవంలో పాల్గొనడానికి నిన్న ఉదయం హరిజన కాలనీకి వెళ్ళినప్పుడు మేయర్ శ్రీ జి. కుట్టప్పన్‌పై కొందరు దౌర్జన్యం జరిపారు.

సబ్-ఇన్‌స్పెక్టర్, కొందరు పోలీసులు ఆ సమయంలో వున్నప్పటికి ఏమీ జోక్యం చేసుకొనలేదని మేయర్ శ్రీ కుట్టప్పన్ చెప్పారు.

ఈ సంఘటన కేరళ అసెంబ్లీ స్పీకర్ శ్రీ డి. దామోదరన్ పొట్టి, సిటీకౌన్సిలర్లు, పంచాయతీ డైరెక్టర్, మునిసిపల్ కమిషనర్, ఇతర కార్పొరేషన్ అధికారుల సమక్షంలోనే జరిగింది.

మేయర్ కేరళ సంయుక్త సోషలిస్టు పార్టీకి (తిరుగుబాటువర్గం) చెందిన వ్యక్తి అయినకు వ్యతిరేకంగా నల్లజెండాలను ప్రదర్శించి నినాదాలు చేశారు.

బారాబతి రాఫిల్

"సమ్మర్ ఫవర్స్ – 1968"

ఒక్కరూపాయి పెట్టుబడితో మొదటి బహుమతి రు. 1,10,000/- పొందండి. రు. 27,500/- నుంచి రు. 22/- వరకు వున్న 1005 రకాల బహుమతులలో దేనినయిన పొందవచ్చు.

అన్ని బహుమతులకు గ్యారంటీ కలదు.

డ్రా తేదీ 25-8-1968 నుంచి 24-11-1968 వ తేదీకి పొడిగించబడినది

ప్రీ-పెయిడ్ పార్సలు క్రింది చిరునామాకు కనీసం 2-11-1968 వ తేదీ లోపల చేరాలన్న విషయం గుర్తుంచుకొనండి.

భైరవ్ చంద్ర మహంతి,
గౌరవ కార్యదర్శి,
బారాబతి రాఫిల్ కమిటీ,
కటక్ – 5.

ఫోన్ : 307 & 1130
గ్రామ : బారాబతి.

సనాతన గృహిణి ఉద్యోగిని ఆధునిక గృహిణి విద్యార్థిని

మాకు అందరికీ "సెంట్రల్"లో ఎకౌంట్ వున్నది

ఎందుకు?

* విధేయతాపూర్వకంగా, శక్తివంతంగా ప్రత్యేకాసక్తితో మా పనులు నిర్వహించబడుతూ వుంటాయి కనక,
* మా ప్రయోజనాలకు సంపూర్ణ భద్రత వుంటుంది కనక,
* "సెంట్రల్" మా బ్యాంకి అయిపోయింది.

నేడే "సెంట్రల్"లో ఎకౌంట్ తెరవండి, మీకే తెలుస్తుంది.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు : మహాత్మా గాంధి రోడ్డు. బొంబాయి – 1.

వి. సి. పటేల్, చైర్మన్.

GBI/55/68



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor Narla Venkateswara Rao.